మద్రాసు మంత్రులతో రాజెన్‌బాబు చర్చలు
2-వ పేజీ

ఆంధ్రపత్రిక.

పంజాబ్‌లో మత కల్లోల స్థితి
3-వ పేజీ

316314

The Andhra Patrika, Madras, } Regd No. 1118. Vol. 34 No. 37 TUESDAY 13th May 1947 వెల ఒకఅణా {Founder: K. Nageswara Rao

శనివారం ప్రారంభం కావలసిన నాయకుల సమావేశం వాయిదా

ఇండో-చైనాలో శాంతి స్థాపనకుడా॥ హొచీమిన్హ్ ప్రయత్నం

ఫ్రెంచిరాయబారికి వియట్నామ్ అధ్యక్షుని లేఖ

సైగాన్, మే 10: ఫ్రెంచి, వీట్నాం ప్రభుత్వాలమధ్య సంధిరాయబార యత్నాలు జరగుతున్నాయని, యిప్పటికి మూడు వారాలుగా వ్యాపించిన వదంతులు యిప్పుడు హనోయ్‌నగరంలో ఒక నిర్దుష్టస్వరూపాన్ని గ్రహించనున్నదని తెలుస్తోంది. ఫ్రెంచి హైకమీషనర్ ఎమైడ్ బొల్లార్ట్ వచ్చే బుధవారంనాడు హనోయ్‌నగరానికి వస్తాడు. బొల్లార్ట్ అంతరంగిక రాయబారియైన పాల్‌కు, డా॥ హో-చిమిన్హ్ ప్రభుత్వం ఒక లేఖ పంపింది. ఈ లేఖలో బహుశః వీట్‌నాంసంధి ప్రతిపాదనలు పొందుపరచబడి ఉంటాయని భావిస్తున్నారు. పాల్ యిప్పుడు హనోయ్‌లోనేఉన్నట్లునిశ్చయనీయంగా తెలుస్తోంది. ఫ్రెంచి హైకమీషనర్ బొల్లార్ట్ వచ్చే బుధవారంనాడు హనోయ్‌కి వెళ్లి అక్కడ మూడురోజులపాటు ఉంటాడు. ఈ సందర్భంలోనే యీయన ఒక బహిరంగోపన్యాసాన్ని సాగిస్తాడు. బహుశః యీ ఉపన్యాసం ఇండో-చైనా పరిస్థితిలో మార్పుకు దోహదమివ్వవచ్చు. మే 25 వ తేదీన బొల్లార్టు ప్యారిస్ వెళ్లనున్నాడు. జూన్ నెల మధ్యభాగంలో ఆయన తిరిగి ఇండో-చైనాకు వచ్చేటంతవరకు ఇండో-చైనా సమస్య విషయం అంతిమ పరిష్కారం జరగదనే చెప్పవచ్చు.

నూతన రాజకీయ సంస్థ

ఫ్రెంచి ప్రభుత్వాధికారులతో సంధి సమాలోచనలు సాగించేనిమిత్తం, ఇండో-చైనాలోని వివిధ రాజకీయ పక్షాలు "ఆల్ వీట్‌నాం నేషనలిష్టు ఫ్రంట్"అనే నూతన రాజకీయ సంస్థ యాజమాన్యాన అతి వేగంగా సంఘటిత మౌతున్నాయి. ఈ నూతన రాజకీయసంస్థ నాయకుడు అన్నాం మాజీ చక్రవర్తి-తాను రాజకీయాలలో అభిరుచి వదులుకొన్నానని ఆయన స్పష్టం చేసినప్పటికి—అని వీరు చెప్పుకొంటున్నారు. ఫ్రెంచి యూనియన్‌లో అంతర్భాగంగా వీట్‌నాంస్వతంత్రరాజ్యం గావాలని, వీట్ జాతీయైక్యత యేర్పడాలని యీ రాజకీయసంస్థ ఆశయం. ఇందులో వీరికి, హొచిమిన్హ్స్ ఆశయాలకు తేడా యేమీలేదు. కాని హొచిమిన్హ్స్ ప్రభుత్వమంటే యీ సంస్థకు గిట్టదు. అది కమ్యూనిస్టు, నిరంకుశ ప్రభుత్వమని యీ సంస్థ అభిప్రాయం. "ఇంతవరకూ వీట్‌నాం చేతుల్లో 400 మంది ఫ్రెంచిపౌరులు, కొద్ది ఫ్రెంచి సైన్యాలున్నట్లు తెలుస్తోంది. ఎంతమంది భారతీయులను వీట్‌నామీయులు నిర్బంధించి ఉంచారో తెలియదు. కాని తమ ఆధీనంలో ఉన్న భారతీయులను వీట్‌నామీయులు మర్యాదగానే చూస్తున్నారు" అని అగ్నేయ ఆసియా రెడ్‌క్రాస్ సంఘ ప్రధాన ప్రతినిధి చార్లెరస్పెలిమన్ తనకు తెలియజేసినట్లు, రాయిటర్ ప్రత్యేక విలేఖరి వాసుదేవరావు వ్రాస్తున్నాడు.

ఢిల్లీకి పండిట్ నెహ్రూ పునరాగమనం

న్యూఢిల్లీ, మే 12: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ యివ్వాళఉదయం సిమ్లా నుండి ఢిల్లీకివచ్చాడు. పోయిన గురువారం నుంచి నెహ్రూ, వైస్రాయి మాంటుబాటెన్‌కు అతిథిగా సిమ్లాలో ఉంటున్నాడు. సిమ్లానుంచి బయలుదేరబోయేముందుగా పండిట్ నెహ్రూ మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌ను, పంజాబు గవర్నరు సర్ యావర్ హెంకిన్సును కలుసుకొని సంభాషించాడు. మౌలానా ఆజాద్ నిన్న ఉదయమే సిమ్లావచ్చాడు.

అర్ధరాత్రికి కొంచెముందుగా పండిట్ జీ ఢిల్లీస్టేషనుకు రాగానే అక్కడ స్థానిక ప్రభుత్వోద్యోగులు ఆయనకు స్వాగతమిచ్చారు.

ఇండోనీషియా వైదేశిక వాణిజ్యంలో డచ్చి ప్రభుత్వం జోక్యం

అనుమతించుటకు రిపబ్లిక్ అధికారుల నిరాకరణ

బాంటియానన్, మే 11: విదేశవాణిజ్యము, మారకము, ఎగుమతి సుంకాలు - యీ విషయాలపై ఉభయప్రభుత్వాల సంయుక్త అధిపత్యం ఉండడం సముచితమని తెలుపుతూ డచ్చి ప్రభుత్వం సూచించిన ప్రతిపాదనలను ఇండోనీషియా రిపబ్లిక్ త్రోసివుచ్చింది. ఈ విషయం యివ్వాళ వెలువడిన డచ్చి ప్రభుత్వప్రకటనలో ఉదాహృతమైంది.

లెఫ్టినెంటు గవర్నర్ జనరల్ డా॥ వాన్ మూక్, డచ్చికమీషనర్ జనరల్ అధ్యక్షుడు స్కెర్‌మెర్ హోరన్‌గారలు యిక్కడికివచ్చిన తరువాతనే యీ డచ్చి ప్రభుత్వ ప్రకటన వెలువడింది. సామ్రాజ్యం తద్భాగంగా పశ్చిమ బోర్నియోస్వపరిపాలనాధికార క్రతిపత్తిని గురించే డచ్చిప్రభుత్వంపట్టుపైన చేర్పాట్లు పెట్టడానికి వీరిరువురు యిక్కడికివచ్చారు. డచ్చి ప్రతిపాదనలను నిరాకరిస్తూ ఇండోనీషియా రిపబ్లిక్ ప్రదర్శించిన ప్రతికూల వైఖరి ఫలితంగా డచ్చివర్గాలలో తీవ్రమైన ఆశాభంగం, ఆందోళన జనించాయని తెలుస్తోంది. లింగడ్జటి ఒడంబడిక పర్యవసానంగా అనేకవారాలుగ సాగుతున్న ఇండోనీషియా ఆర్థిక వ్యవహారసంప్రదింపులు యింతవరకు చెప్పుకోదగిన ఫలితాన్ని దేనినీ సాధించలేదని అనుకొంటున్నారు. సుమత్రా పరిస్థితిని సమీక్షిస్తూ మరొక డచ్చి ప్రభుత్వ ప్రకటన వెలువడింది "సుమత్రాదీవి విషయంలో ఇండోనీషియా రిపబ్లిక్ సహకరించక పోవడానికి డచ్చి ప్రభుత్వం తన సంతాపాన్ని వెలిబుచ్చుతూ, అక్కడ పరిస్థితి సంతోషదాయకంగా లేదని యీ ప్రకటనలో తెలియజేసింది.

జూన్ 2 వతేదీ జరుగగలదని అధికారప్రకటన

దేశవిభజనవిషయమై బ్రిటిష్ మంత్రివర్గ వైఖరిలో మార్పులేదు

సిమ్లా, మే 11. ఈ శనివారము, అనగా మే 17 వ తేదీన, న్యూఢిల్లీలో జరగవలసిఉన్నవైస్రాయి, కాంగ్రెస్, ముస్లింలీగ్, సిక్కుప్రతినిధుల సమావేశము జూన్ 2 వ తేదీ సోమవారమునకు వాయిదాపడినది.

అసలు ఇలాంటి సమావేశము ఒకటి మే 17 వ తేదీ శనివారము జరుగుతుందనే ప్రకటన ఎంత ఆకస్మికముగా జరిగినదో, ఈ సమావేశము వాయిదా పడింది అనే ప్రకటనకూడా అంత ఆకస్మికముగా వచ్చినది. ఈ రెండుప్రకటనలూ ఇటీవలి రాజకీయ వర్గాలకు విస్మయకారకమైనవి.

ఇలా ఈ సమావేశమును వాయిదావేయడానికి వైస్రాయి భవన ప్రకటన పేర్కొన్నకారణములు అంత నమ్మతగ్గవిగా లేవని రాజకీయజ్ఞులు అభిప్రాయపడుచున్నారు. బ్రిటిషుపార్లమెంటు సమావేశములు 'విట్సన్ విరామము'నకుగాను ఇప్పుడే ముగిసిపోవలసివచ్చినవనీ, అందువల్ల ఈ ఢిల్లీ సమావేశమును వాయిదావేయవలసిన అవసరము కలిగినదని వైస్రాయిభవనమునుండి ఈ రోజు సాయంత్రము వెలువడిన ప్రకటన తెలుపుతున్నది.

ఈ విషయములో రాజకీయ వర్గాలు ఏమంటున్నవీ అంటే—

బ్రిటిష్‌ప్రభుత్వము ఇప్పుడు ప్రకటించబోయే నిర్ణయము బ్రిటిష్ ప్రధాని ఫిబ్రవరి 20 వ తేదీ ప్రకటన ప్రకారము భారతీయులకు అధికారం అప్పగింత పెట్టడము ఏ విధముగా జరగాలి అనే విషయానికి సంబంధించినదే. అధికార దత్తతకు ఈ నిర్ణయము రెండుమూడు పద్ధతులను సూచింపవచ్చును. ఇది కేవలము బ్రిటిష్ మంత్రివర్గ నిర్ణయము. ఈ నిర్ణయం వెల్లడి అయినవెంటనే పార్లమెంటు చర్చించాలి అనే నియామకముకూడా ఏమీ లేదు. అయినా బ్రిటిష్ ప్రధాని ఫిబ్రవరి 20 వ తేదీ చేసిన ప్రకటనను పార్లమెంటు కూలంకషంగా చర్చించేఉన్నది. ఢిల్లీ రౌండ్‌టేబిల్ సభను వాయిదా వేయడానికి పార్లమెంట్ సమావేశము సమస్తము కావడము అసలు కారణము కాదు.

బ్రిటిషు ప్రభుత్వ నిర్ణయస్థూల స్వరూపం వైస్రాయికి తెలియజేయకుండ జరిగినదనీ, కాని ఆ నిర్ణయానికి భారతీయుల అభ్యంతరాలు దండిగా ఉంటవని వైస్రాయిఅభిప్రాయపడినందువల్ల బ్రిటిషు మంత్రివర్గము ఈనిర్ణయమును తిరిగి విచారింపవలసివచ్చినదనీ, ఢిల్లీ సమావేశము వాయిదాపడడానికి ఇదే కారణము అని అభిజ్ఞుల అభిప్రాయము

కారణములు ఏమి అయినప్పటికిన్నీ ఢిల్లీ రౌండ్‌టేబిల్ సభ జూన్ 2 వ తేదీకి వాయిదాపడినది. అందువల్ల, కాంగ్రెసు, ముస్లింలీగ్ కార్యవర్గసమావేశములన్నూ వాయిదా పడినవి.

కాంగ్రెసు కార్యవర్గము బహుశః జూన్ 1 వ తేదీన సమావేశము కావచ్చును. ముస్లిములీగు కార్యవర్గము జూన్ మొదటివారములో సమావేశము అవుతుందని కార్యదర్శి లియాఖత్ అలీఖాన్‌గారు ప్రకటిస్తున్నారు. సరియైనతేదీ, సమావేశస్థలము తరువాత తెలియజేస్తామన్నారు.

రౌండ్‌టేబిల్ సమావేశము 17 వ తేదీ జరుగుతుందేమో అనుకొని కాంగ్రెసు కార్యవర్గ సమావేశమును 16 వ తేదీన ఏర్పాటు చేశారు. ఆ సమావేశమునకు, ఇతరప్రముఖులు ఎన్ని ఉన్నప్పటికినీ తప్పక రావలసిందని కోరుతూ కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య కృపలానీగారు గాంధీజికి తంతీ యిచ్చినారు. ఈ కార్యక్రమం ప్రకారము గాంధీజీ 14 తేదీన కలకత్తానుండి ఢిల్లీ బయల్దేరుతారని అనుకొన్నారు. ఇప్పుడీ కార్యక్రమము అంతా మారిపోయింది. గనుక గాంధీజీ కలకత్తా నుండి ఎంతకాలమో ఖచ్చితముగా చెప్పడానికి వీలుకావడము లేదు.

బ్రిటిష్ మంత్రివర్గ వైఖరి

రాయిటర్ రాజకీయ విలేఖరి (లండన్ నుంచి) ఈ విధముగా వ్రాస్తున్నాడు:

అధికారమును అవిభక్త భారతదేశమునకు అప్పగింతపెట్టడమా? లేక విభక్త భారతదేశమునకు అప్పగించడమా? న్యూఢిల్లీలో సమావేశముగానున్న రౌండ్‌టేబిల్ సభ ఈ ప్రశ్నలనీపరిష్కారము చేయవలసివుంటుందని అధికారవర్గాల అభిప్రాయము. ఇందుకు సంబంధించిన నిర్ణయ బాధ్యత యావత్తూ భారతీయులదే అని కూడా వీరు అంటున్నారు. ఈ ప్రధాన సమస్యా పరిష్కారానికిగాను తయారు చేసిన బ్రిటిషుపథకంపై నాయకుల అభిప్రాయములను తెలుసుకోవడమే ఢిల్లీ సమావేశ ప్రధానోద్దేశం. ఈవిషయం తేలిపోతే తరవాత అధికారాన్ని అప్పగించివేయడానికి పథకమునుగాని, పథకములనుగాని తయారుచేసి త్వరితంగా అధి

(2 వ పేజీ చూడుడు)

డా॥ రాజేంద్రప్రసాద్ చెన్నపురి రాక

స్టేషనులో పౌరుల సన్మానం

మదరాసు, మే 12: కేంద్రప్రభుత్వ ఆహారపథ్యుడు గౌ॥ డా॥ రాజేంద్రప్రసాద్‌గారు బెంగ్లూరునుండి యీదినం ఉదయం 6-45 గంటలకు మదరాసుకు విచ్చేసిరి. మెయిలు సుమారు 45 నిమిషములు ఆలస్యముగా వచ్చెను. మదరాసు ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్ మంత్రులు డా॥ రాజన్, శ్రీ కళా వెంకట్రావు, శ్రీ కల్లూరి చంద్రమౌళి, శ్రీ కే. మాధవమీనన్ సివిల్ సప్లయిస్ కమిషనరు సి. హెచ్. మాస్టర్‌మన్, ఆహారశాఖ కార్యదర్శి, శ్రీ పి. వి. సుబ్బారావు, సహాయ్య కార్యదర్శి సి. వి. నరసింహన్, ఐ. సి. యస్. చట్ట సభాధ్యక్షుడు శ్రీ ఆర్. వి. కామకృష్ణరాజు, ఇండియాప్రభుత్వ వ్యవసాయశాఖ జాయింటు సెక్రెటరీ, శ్రీ యస్. వై. కృష్ణస్వామి ఐ. సి. యస్. మెకిన్, శ్రీ యస్. రామస్వామి నాయుడు శ్రీ మొపలకంటి తిరుమలరావు శ్రీ వల్లిపూడి పల్లంరాజు, శ్రీమంతెన వెంకట్రాజు, డిప్యుటీ స్పీకరు శ్రీమతి అమ్మన్న రాజా శ్రీమతి కుట్టిమాళు అమ్మాళ్, శ్రీ యస్. యస్. వరదాచారి, శ్రీ మోటూరి సత్యనారాయణ మున్నగు ప్రముఖులు, డా॥ ప్రసాద్‌గారికి స్టేషనులో ఘనమగు స్వాగతమొసగిరి. ప్లాట్‌ఫారములో సుమారు అయిదు వేలమంది కాంగ్రెస్‌వాదులు అభిమానులుకూడా విచ్చేసియుండి బెంగ్లూరు మెయిలు స్టేషనుకురాగానే డా॥ రాజేంద్రప్రసాద్‌గారికి జయధ్వానములు గావిం

(2 వ పేజీ చూడుడు)

బెంగాల్ విభజనగురించిగాంధిజీతో ప్రధాని సురవర్దీ సంప్రతింపులు

సందేహాలను వదులుకొని సమాధానానికి రావడానికి హిందువులు సిద్ధంకావాలని విజ్ఞప్తి

కలకత్తా, మే 11: బెంగాలు ప్రధానమంత్రి హెచ్. యస్. సురవర్ది ఈరోజు మధ్యాహ్నము సోదేపూరు ఆశ్రమములో గాంధీ మహాత్ముడితో తొంభై నిమిషాలసేపు చర్చచేసినాడు.

సంయుక్త సర్వస్వతంత్ర బెంగాలురాష్ట్రి స్థాపనము వాంఛనీయమనీ, సుసాధ్యమనీ సురవర్ది గాంధీమహాత్మునితో చర్చించినట్లు తెలుస్తున్నది. సురవర్ది కాంక్షిస్తూ ఉన్న బెంగాలు భవిష్యత్ స్వరూపాన్ని గాంధీ మహాత్మునికి ద్యోతకము అయ్యేట్లు చేసినాడు. ఈయన గాంధీమహాత్ముణ్ణి తిరిగి రేపు సందర్శిస్తాడు.

హిందువులకు సురవర్ది విజ్ఞాపనము

గాంధీమహాత్ముణ్ణి కలంసుకొని మాట్లాడిన తరువాత సురవర్ది పత్రికా విలేఖరులతో ఈవిధముగా చెప్పినాడు. "నేను కాంక్షిస్తున్న సంయుక్త బెంగాలు భవిష్యత్స్వరూపాన్ని గాంధీజీకి తెలియచెప్పినాను. బెంగాలు రాష్ట్రాన్ని విభజన జేసేట్లయితే మహాఘోరముగా అందరూ నాశము అయిపోతారని నేను అనుకొంటున్నాను. బెంగాలు నాశము అయిపోకుండా కాపాడడానికి అన్నివర్గాలవారున్నూ సహకారము చేయవలెను. బెంగాలురాష్ట్రి భవిష్యత్తు నాచేతులలోనే ఉన్నట్లు యితే బెంగాలు రాష్ట్రము మహాదైశ్వర్యముతో మహా గొప్పదేశము అయ్యేట్లు పనిచేస్తాను. అది నాధ్యేయ కర్తవ్యము. ఏది ఏమయినప్పటికిన్నీ నేను విభజనను అంగీకరించను. విభజనకు సంబంధించిన ఏప్రణాళికలోనూ నేను ప్రమేయము కలిగింతునో. అందు పనేను పనిచేయను.

"హిందువులు నామాట వినడానికి సిద్ధపడేట్లయితే వారితో మాట్లాడేట్లయితే నేను పోయి వారితో మాట్లాడడానికి సంసిద్ధముగా ఉన్నాను. దురదృష్టవశాత్తూ బ్రహ్మాండము అయిన అనుమానము బయలుదేరింది. ఏ అత్యల్పకార్యము అయినా అపోహ వాతావరణము అయిపోయింది. ఇందుకు కొన్ని వార్తాపత్రికలు తోడుపడి పనిచేస్తున్నవి. ఏ విషయాన్ని అయినా అది బహిరంగముగా విడగొట్టి చేయడానికి ప్రయత్నము చేస్తున్నవి. అయినప్పటికిన్నీ వారి దగ్గరకు పోయి మాట్లాడడానికి నేను సంసిద్ధముగా ఉన్నాను. ఎప్పుడో ఒకప్పుడు యీ అనుమాన మహాకుడ్యాన్ని పడగొట్టి తీరవలెను. హిందువులు (ముస్లిములు) అన్యోన్యసహకారానికి సంసిద్ధము కావలెను. ఏదో ఒక విభమయిన ఏర్పాటును వారు అంగీకరించవలెను.

• బెంగాలు వర్గవైషమ్యాలు పరిష్కారము చేయడానికి గాంధీజీ బసలో ఇప్పుడు సంప్రదింపులు సాగుతూ ఉన్నవి. ఈ సంప్రదింపులు అతి గోప్యముగా జరుగుతూ ఉన్నవి. బెంగాలు రాష్ట్రము సంయుక్తముగా ఉండేటందుకు ముస్లిములీగు నాయకుడు అబ్దుల్‌హకీమున్నూ శరత్‌చంద్రబోసున్నూ ఒకపథకాన్ని గాంధీజీ ఎదుటపెట్టినట్లుగా నమ్మకముగా తెలుస్తూఉంది.

సోదేపూరు ఆశ్రమములో ఈసాయంత్రము ప్రార్థన అయిపోయినతరువాత గాంధీమహాత్ముడు ఉపన్యసిస్తూ సురవర్దికి ఈ సోదేపూరులో స్వాగతముచెప్పే భాగ్యము నాకు కలిగింది. నేనే ఆయన ఇంటికిపోవలెను అనుకొన్నాను. కాని నేను ఈ ప్రదేశము వదిలిపెట్టి ఆయన ఇంటికి పోనీయకుండా చేసినాడు," అని చెప్పి "నిన్న నేను చెప్పినదానికన్నా ఈ రోజున చెప్ప కలిగిన భోగట్టా ఏమీ లేదు" అని అన్నాడు.

ఈ విధము ఉపన్యసించిన తరువాత గాంధీజీ ప్రార్థనసమావేశములో సభికులు అడిగిన రెండుప్రశ్నలకుజవాబుచెప్పడానికి మొదలు పెట్టినాడు. "మీరు బెంగాలు రాష్ట్రి ఐక్యము కోసము పనిచేయవలసిందని మాకు సలహా ఇచ్చినారు. భారతదేశము విభక్తము అయితే బెంగాలు అవిభక్తముగా ఉండగలదా?" అనేది మొదటి ప్రశ్న. "సంయుక్త భారతదేశములో బెంగాలు సంయుక్తముగా ఉండేటందుకు మేము ఏమిచేయవలెను?" అనేది రెండో ప్రశ్న.

"నేను చెప్పింది సరిగా బోధపరచుకొన్నట్లయితే—అనగా హిందువులూ ముస్లిములూ సమిష్టిగా కోరేదానికి విభిన్నముగా ఏమీ సంభవించదు. (హిందువులూ ముస్లిములు కాకుండా) మూడోవారు వీరి వ్యవహారాన్ని పరిష్కారము చేయకుండా ఉండేట్లయితే వీరి ఉభయులగతిని వీరే సమిష్టిగా నిర్ణయించుకొంటారు. అప్పుడు విభక్త భారతదేశము అనే ప్రశ్నలేదు. అట్లాకాకుండా దురదృష్టవశాత్తు విషమఘటన తటస్థము అయ్యేట్లయితే అప్పుడు హిందువులూ, బెంగాలు ముస్లిములూ సమష్టిగానూ యథేచ్ఛముగానూ ఏ ఏ భాగాలలో చేరవలెనో నిర్ణయించుకొంటారు."

రెండోప్రశ్నకు గాంధీజీ సమాధానము: "బ్రిటీషువారు ఈదేశమువదిలిపెట్టి ఇంకా పోలేదు. ఈ పని ముందు జరగడమే మన వాంఛ. అధికారము భారత ప్రజలకు దత్తము అయినతరువాత మన స్వవహారాలను మనలో మనము పరిష్కారము చేసుకోకూడదా? అంతవరకూ కనిపెట్టుకొని ఉండకూడదా? అసలు ఈ ప్రశ్నకు ప్రసక్తే లేదు. ఏమంటే బెంగాలు యావత్తూ ఒక్క అభిప్రాయముతో ఉండేట్లయితే కేవలం నాడు ఆ అభిప్రాయాన్ని వెల్లడించినా నిజముగా బ్రిటీషువారు వెళ్లిపోయిన తరువాత ఆ అభిప్రాయాన్ని వెల్లడించినా ఒకటే"

"ఆపదలకు వెన్నిచ్చి పారిపోరాదు"

ప్రజలకు సర్దార్ వల్లభాయ్‌పటేల్ హితవు

న్యూఢిల్లీ, 11: శేటిసాయంత్రం ఢిల్లీ గుజరాతీ క్లబ్బువారు సర్దార్ వల్లభాయ్ పటేలుగారిని సన్మానించడంకోసం ఒక సమావేశం ఏర్పాటుచేశారు; ఈ సమావేశంలో ఉపన్యసిస్తూ, పటేలు ఇలా అన్నాడు: "మీరు గాంధీమహాత్ముని ఉపదేశాన్నయినా నిర్వర్తించండి; లేదా లౌక్యమైన ప్రాపంచిక మార్గాన్నయినా అనుసరించండి; కాని రెంటికి చేటిన కేవడై ఆపదలకు వెన్నిచ్చిమాత్రం పారిపోకండి. కష్టాలను ముఖాముఖిగా ఎదుర్కొని అధిగమించడానికి మీరు మీ యావచ్ఛక్తి యుక్తులనూ ధారపోయండి. స్వాతంత్ర్యం సమీపిస్తోంది; ఇది ఈశ్వరేచ్ఛవలన ఘటించిందా లేక ప్రజాకృషి వల్లనా అన్నవిషయం మన కిప్పుడు అప్రస్తుతం.

భారతదేశ స్వాతంత్ర్యసమరం ఇంచుమించు సమాప్తమైంది. భారతదేశం అచిరకాలంలోనే స్వాతంత్ర్యం అనుభవించగలదు. ఈస్వాతంత్ర్యావతరణసమయంలో మనకు దేశమందు ఆరోగ్యలక్షణాలకు తోడుకొన్నికొన్ని పురాతన వ్యాధిలక్షణాలుకూడా గోచరించడం సహజం. నేడు మనలోమన పదవులకూ, అధికారానికి పోటాపోటీలుపడి కీచులాడుకుంటున్నాము. దీని పర్యవసానంగా దేశంలో ఒకరిమీద ఒకరికి అనుమానాలూ, విద్వేషాలూ పెచ్చుపెరిగి సంక్షోభాలు ప్రజ్వలించినై. ఎవరికివారు, ప్రతిపౌరుడూ తానే ఒక రక్షకభటుణ్ణి అనుకోవాలి. ఏమూల ఏ మాత్రంఅల్లరిజరిగినా వెంటనే పోలీసులను పంపవలసిందని నాకు టెలిఫోనుచేయడం ప్రజలకు పరిపాటి అయిపోయింది; ఈ అభ్యాసం ఇకనైనా విరమించుకోవాలి. దేశంలో ఉన్న ప్రతివాడూ తానే ఒక పోలీసును అనుకొని వ్యవహరించాలి. స్వాతంత్ర్యోదయంతో భీతి అస్తమించాలి. స్వతంత్రజాతికి భీరుత్వంఉంటే, అనతికాలంలోనే అస్వాతంత్ర్యం అపహృతం కాక తప్పదు.

ధనికుడంకానీ దరిద్రులుకానీ, రాజుకానీ రైతుకానీ అందరూ ఎప్పుడో ఒకప్పుడు మరణించక తప్పదు; కాబట్టి మనమందరమూ మృత్యుభీతిని పూర్తిగా పోగొట్టుకోవాలి. విధిని తప్పించుకోడం ఎవ్వరి తరమూకాదు; ఇది గుర్తించి ప్రజలు ధైర్యసాహసాలతో ప్రవర్తించాలి. ఆత్మరక్షణకోసం మనం ఇతరులమీద ఆధారపడకూడదు; మనలను మనం కాపాడుకుంటూ, దుర్బలులను రక్షించడానికికూడా పాటుపడాలి. మనం ఈ మాత్రమైనా చేయలేకపోతే, ప్రపంచంలో జీవించడానికి అర్హులంకాము; స్వతంత్ర భారతదేశముయొక్క పౌరులం అనిపించుకొనే హక్కుకూడా పోగొట్టుకున్నవారమౌతాము."

(2 వ పేజీ చూడుడు)

"దేశవిభజనకు నిర్ణయం జరిగితే తాత్కాలికప్రభుత్వం రద్దుకావాలి"

అధికారాన్ని రాజ్యాంగపరిషత్తులకే అప్పగించాలని జిన్నాగారి సూచన

న్యూఢిల్లీ, మే 11: భారతదేశము విభాగము కావలసిందేనని బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయిస్తే ప్రస్తుత తాత్కాలిక కేంద్రప్రభుత్వాన్ని రద్దుచేసి రాజ్యాధికారాన్ని పాకిస్తాన్, హిందుస్తాన్‌ల రాజ్యాంగపరిషత్తులకు అప్పగింతపెట్టాలని ముస్లింలీగ్ అధ్యక్షుడు ఎం. ఎ. జిన్నాగారు అంటున్నారు.

అధికారమును తాత్కాలిక కేంద్రప్రభుత్వానికి ఇచ్చివేయాలనీ, ప్రస్తుతప్రభుత్వాన్ని అధినేతప్రభుత్వంగా పరిగణించాలనీ సర్దార్ వల్లభాయ్ పటేల్‌గారు మూడ్నాళ్లక్రితం చేసిన సూచన పొరంగా ఉందని జిన్నాగారు చెప్పారు. అలాంటివి జరగడానికి వీలులేదని వీరువాదిస్తున్నారు.

అమెరికను అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి వాల్టర్ జెమూసన్‌తో భారతరాజ్యాంగ సమస్యా పరిష్కారానికి సర్దార్ పటేల్ జాలగురోజులక్రితము చేసిన సూచనను గురించి జిన్నాగారు చాలా దీర్ఘంగా చర్చించారు. పటేల్‌గారి పరిష్కార పథకము కేవలము వారి స్వప్నమే అని జిన్నాగారు విమర్శించారు "ప్రస్తుత కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించకుండా యథాతథంగానే వుంచి అధికారమును తక్షణం అప్పగింతపెట్టమని, బలిష్ఠమైన కేంద్రప్రభుత్వం దేశములో శాంతిని రక్షింపగలదనీ పటేల్‌గారు అంటున్నారు. వారి సూచన సారాంశం ఇదే, రాజప్రతినిధి ప్రస్తుతం అమలులో ఉన్న శాసనం ప్రకారం పనిచేస్తున్న ఇతర అధికారులు తప్పకోవాలనీ, 1935 వ సంవత్సరం ఇండియాచట్టం పని చేయరాదనీ వీరు కోరుతూ వున్నారు. అంతే గాదు. ఇప్పటిమంత్రివర్గంలో ఏమైనా తగాదాలు వస్తే, అప్పుడు కాంగ్రెసు తనపసుబలంతో మంత్రివర్గంలోనూ, శాసనసభలోనూ

2 వ పేజీ చూడుడు

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ వైశాఖ బ॥ అష్టమి
1947 సం॥ మే 13 మంగళవారం
మం॥ అష్టమి రా 2 24ని తె॥ 22 వర్జ్యం
ప 7.29 ల 9 14 కు.
బ॥ నవమి మే 14 బుధవారం
బు॥ నవమి రా 3 29 శత 24 0 వర్జ్యం
ప 1 3 ల 2 43 కు

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥ వైశాఖ బ॥ అష్టమి
మంగళవారము

సహకార ఉద్యమం

సహకార ఉద్యమప్రయోజనములగూర్చి నే డింకనూ చర్చించుటనవసరము అది అన్నిదేశములందు గుర్తింపబడి, బహుళవ్యాప్తి నొందుచున్నది. నల్లభైనసంవత్సరములకు పూర్వమే ఈ ఉద్యమము ఆరంభమై నానాటికి అది ప్రజాభిమానమును ఇనుమిక్కిలిగా పొందగలుగుచుండుట, ఆ ఉద్యమమునకు మనదేశమునందుగల పరివ్యాప్తికి నిదర్శనము. కేంద్ర, రాష్ట్రప్రభుత్వములు ఈ ఉద్యమ ఆవశ్యకతను, విస్తరణను గుర్తించినవి దాని అభివృద్ధి ఏ మార్గమునను సరించి జరుగవలసినది తెలిపి ఒక పథకమును నివేదించవలసినదని 1945 సం॥ జనవరిలో కేంద్ర ప్రభుత్వము ఒకసంఘమును నియమించినది. వారి నివేదిక గత సంవత్సరాంతమున వెలువడినది. కేంద్రప్రభుత్వము దాని విషయమున తమ అభిప్రాయమును తెలుపలేదు. డా॥ రాజేంద్రప్రసాదుగారి అధ్యక్షతను జరుగు సహకారసంస్థల రిజిస్ట్రారులసభ అనంతరము తెలుపవచ్చును. అంతకు ముందే అ. భా. సహకారవాదులసమావేశముశ్రీహీరాలాల్ కాజీగారి అధ్యక్షతను సమావేశమై అనేక సూచనలు చేసిరి. కేంద్రప్రభుత్వముచే నియమింపబడిన సంఘ నివేదికను చర్చించి, తేవలసిన సంస్కరణలను తెలిపి, ఇంచుమించు సహకార ఉద్యమ విషయమున ప్రభుత్వము అనుసరించుటకు ఒకకార్యవిధానమును తెలియజెప్పిరి.

అధ్యక్షుడు హీరాలాల్ కాజీగారు సహకారము ప్రజా ఉద్యమముగ మారవలెనని ఉద్ఘాటించిరి. ఆ ఆశయమును దృష్టియందుంచుకొని ఈ ఉద్యమమును నడిపి రూపును దిద్దవలసియున్నది. ప్రభుత్వాధికారుల ఆధిపత్యమువలని సహకారసంస్థలు తగిన రీతిని ప్రజలకు ఉపయోగపడుటలేదని సాధారణముగా వినవచ్చుచున్నది. మొన్నటి సమావేశము అధికారుల పెత్తనము తొలగిపోవలెనని తీర్మానించినది అయితే సంస్థల స్థాపనకు ప్రభుత్వ సహాయము, సహకారము అవసరమని సూచించినది. ఇంతవరకూ సహకారసంస్థలు ఇటు పూర్తిగా ప్రభుత్వమునకు చెందినవి కావు, అటు వ్యక్తులకు చెందినవికావు. ఈ పరిస్థితిని విమర్శించుచూ కాజీగారివిధముగ చెప్పిరి. "సహకార సంస్థలు ఈ విధముగ నుండుట వల్లనే ఆశించినంతగ ఫలితములు చేకూరలేదు. ప్రభుత్వము తాను బాధ్యతవహించుటకు తగినంతగ ఆధిపత్యమును వహించుట లేదు ప్రజలు తమంతటతాము బాధ్యతవహించుటకు అవకాశము లేదు సహకారసంఘమనగా ఒక విధమైన ప్రభుత్వసంస్థ అని ప్రజాభిప్రాయము. కాని నిజానికి కాదు. కాబట్టి ప్రభుత్వము ఈ సంధిగ్ధ వైఖరిని వదలి పూర్తిగా తామైనా పెత్తనపు బాధ్యతను వహించవలెను లేదా, క్రమంగా ప్రజాయత్తమైనా చేయు విధానమును అవలంబించవలెను." శ్రీ కాజీగారి విమర్శయందు సత్యము లేకపోలేదు. కాని ప్రభుత్వము సంఘముల స్థాపన విషయమున శ్రద్ధ, బాధ్యతలు వహించవలసియున్నదానితోపాటు వాటిపై కొంత వరకు అధికారముకూడ కలిగియుండుట అవసరము. అందులో ముఖ్యముగా లాండుమార్టిగేజి బ్యాంకుల డిబెంచరులకు రాష్ట్రప్రభుత్వములు హామీగా నుండవలెనని కోరినపుడు మరీ అవసరము. ప్రభుత్వహామీ అనునది లేకపోవుటవల్లనే మద్రాసు ప్రభుత్వము తలపెట్టిన ఉత్పత్తి వినియోగదారుల సంఘములందు ప్రజలు విరివిగా పేర్లను పుచ్చుకొనలేదు కావలసిన ఇపుడున్న ఉద్యోగుల అధికారమును తగినరీతిని నవరించవచ్చును సహకారసంస్థలుకూడ వ్యక్తుల కంపెనీలవలె ఏర్పాటు కాకూడదు ప్రభుత్వ సహకారము సహాయము కావలెనని నపుడు దానిపెత్తనమును కూడ అంగీకరించవలెను సహకారసంఘములు సర్వతోముఖ వ్యాప్తి నొందుటకు ప్రభుత్వము తోడ్పడవలసియున్నది ఈ సమావేశ తీర్మానము కోరినట్లు సహకార సంబంధమైన విద్యకు, శిక్షణకు ఏర్పాట్లు జరుగవలసి యున్నది ఇతర బ్యాంకులవలె సహకార బ్యాంకులుకూడ పారిశ్రామిక అభివృద్ధి సంస్థయందు పేర్లను కొనుటకు అనుమతింపవలసి యున్నది.

వ్యవసాయదారులకు పెట్టుబడి నిచ్చుటకు ప్రత్యేకముగా సంస్థలు అక్కరలేదనుటలో అర్థమున్నది ప్రస్తుత సహకార విధానములో కొన్నిమార్పులు చేసినను ఆసంస్థ వ్యవసాయదారులకు ప్రాప్తింపచేయదలచిన ప్రయోజనములను ఇప్పటి సహకార సంస్థల మూలమునే పొందవచ్చును కాని దానికి అనువైన సంస్కరణను వింటనే అమలుజరుపవలసి యున్నది. అయితే కేంద్రప్రభుత్వ కమిటీ సూచించిన అ. భా. సహకార కౌన్సిలును ఎందుకు కూడదనవలెనో బోధపడలేదు. రాష్ట్రములకు ఆ విధమైన కౌన్సిలు ఉండుట అవసరమని అంగీకరించినపుడు యావద్భారతమునకు అనవసరమనుట విచిత్రము సహకారము రాష్ట్రప్రభుత్వములకు సంబంధించిన దైనప్పటికీ కూడ భారత కౌన్సిలు అనునది ఉండుట అవసరము సహకార మహాసభశక్తి వంతమైనది కావచ్చును గాని కౌన్సిలుకు అది ప్రత్యామ్నాయము కాజాలదు.

కలకత్తా హౌరా పరిస్థితులు

కలకత్తా మే 11 ఈరోజున రెండు సంఘటనలు మాత్రమే జరిగినవి ఈ సందర్భములో పోలీసువారు 17 మందిని అరెస్టు చేసినారు.

44 ప్రదేశాలలో మిటకాసాయముతో పోలీసులు మనుష్యులను సోదాచూచినారు

హౌరాలో ఎమికిసంఘటనలు నడచినవి అందులో రెండుచోట్ల తుపాకులు కాల్చినారు ఒకపోలీసుపికెట్ మీదబాంబు వేసినారు పోలీసు పికెట్ రెండుసార్లు తుపాకి బారుచేసి కాల్చినాడు ఆ కాల్పులకు ఒకడు చనిపోయినాడు. ఈ రోజు మధ్యాహ్నమునుంచి 29 గంటలవరకున్నూ కర్ఫ్యూను అమలువరచడము అయింది.

"ఆపదలకు వెన్నిచ్చి పారిపోకండి"

(1-వ పేజీ తరువాయి)

ఉపన్యాసం ముగిస్తూ, వల్లభాయి ఇలా అన్నాడు "భారతదేశాధిపత్యాన్ని వదులుకోడానికి బ్రిటన్ నిశ్చయించుకున్నది కాని భారతదేశీయులలో కొందరు ఇప్పటికీ బ్రిటన్నే పట్టుకొని వ్రేలాడాలని చూస్తున్నారు. అయితే, వీరు హతాశులు ఆ యేతరుణం త్వరలోనే ప్రాప్తించనున్నది"

శ్రీమతి సరోజినీదేవి ప్రశంస

పటేలుగారి గౌరవార్థం జరిగిన ఈ సన్మాన సభకు రాష్ట్రపతి ఆచార్య కృపలాని, శ్రీమతి సుచేత కృపలాని, సి హెచ్ భాభాగారలునూ ఇంకా అనేకమంది ప్రముఖులునూ విచ్చేశారు

రాష్ట్రపతి ఆచార్య కృపలానీ ఇలా ఉపన్యసించాడు - "నన్ను కూడా మీ ఆత్మీయుణ్ణిగా మీతోటి సహజాటీనిగా పరిగణించి, మీరీసభకు నన్ను ఆహ్వానించారు. సర్దార్ పటేలుకు స్వాగత పత్రం సమర్పించే భాగ్యం మీతోబాటు నాకు కూడా కలిగిందని భావిస్తున్నాను. సర్దార్ పటేల్ను మీకు నేను పరిచయం చేయవలసిన అవసరంలేదు ఎందుచేతనవగా దేశములో ఈయనను ఎరుగని వాడు లేడు గాంధీమహాత్మునితో మాకు ఉభయులకూ పరిచయం ఎప్పుడినప్పటినుంచీ, అవగాహనా 30 సంవత్సరాలనుంచి మేము ఒకరినొకరం బాగా ఎరుగుదుము గాంధీజీ మనదేశానికి అగ్రనాయకుడు; శ్రీయుత క్లిష్ట సమస్య వచ్చినా మేము గాంధీజీ సలహా తీసుకొంటాము; కాని టీకారణాల వల్ల నయినా ఆయన సలహా వెంటనే లభ్యము కాకపోయినట్లయినే, శ్రీఅప్పుడే పటేలు మాకు మార్గదర్శకుడు"

ఈ సన్మాన సభకు రాలేకపోయినందుకు విచారిస్తూ శ్రీమతి సరోజినీదేవి గుజరాతీ సమాజానికి ఒక సందేశం అంపింది సర్దార్ పటేల్ గుణగణాలను ప్రశంసిస్తూ సందేశంలో ఆమె ఇలా వ్రాసింది —భారత స్వాతంత్ర్య సమరంలో పటేలు ప్రదర్శించిన శక్తిసాహసాలు, ఆమోఘసంకల్పబలమూ ఎరుగనివారులేరు.

కాని ఈ మహాపురుషునిలో అంతర్గతమైయున్న మాహాత్మ్యాన్నీ, భారతదేశమన్నా భారతీయులన్నా ఈయనకుగల అపారమైన గాఢప్రేమనూ బహుకొద్దిమందినూత్రమే అవగతం చేసుకోగలిగారు. కార్యశూరుడనీ, సమయస్ఫూర్తిగల మార్గదర్శకుడనీ మాకు అందరికీ-ఇప్పుడేకాదు-మొదట్నుంచీ తెలుసు, ఆయనమీద అచంచలమైన గౌరవం ఉంది రాజకీయాలు ఈయనకు మజ్జాగతమైపోయినవి, అణువు అణువులోనూ రాజకీయజ్ఞత ఉట్టిపడుతుంది. వాస్తవిక పరిస్థితులను యథాతథంగా అవగాహన చేసుకొని, భవిష్యత్తులో రానున్న ప్రమాదాలను, స్వాతంత్ర్యసాధనకు వాటిల్లగల అవరోధాలను, సంప్రాప్తించగల అవకాశాలను తన దూరదృష్టితో పరిశోధించి సాహసంతో ముందంజ వేయగల అపరైన రాజనీతివేత్త ఈయన"

ఢిల్లీ సమావేశం వాయిదా

(1-వ పేజీ తరువాయి)

కారము భారతీయులపరము చేయడానికి అవసరమైన చర్యలుతీసుకోవడమునకు వీలుగా ఉంటుంది.

భారతనాయకులతో వైస్రాయి చర్చింపనున్న ప్రతిపాదనలు మంగళవారము జరగే బ్రిటిష్ మంత్రివర్గసమావేశములో ఆమోదింపబడగలవు మంత్రివర్గ చర్చకుముందుగా, అనగా, సోమవారమునాడు బ్రిటిషుమంత్రివర్గం ఇండియా కమిటీవారు ఈ ప్రతిపాదనలను సమగ్రముగా పరిశీలిస్తారు. వైస్రాయిప్రధానసలహాదారుడైన లార్డు ఇస్మే, ఆయనవెంట భారతదేశమునుండి వచ్చిన ఇతర ఉద్యోగులూ ఈ ఉపసంఘ సమావేశమునకు హాజరై చర్చలలో పాల్గొంటారు

మంత్రివర్గ భారత ఉపసంఘంలో ప్రధాని అట్లీ ఇండియా కార్యదర్శి లార్డు పిథ్విక్ లారెన్స్, సర్ స్టాఫర్డ్ క్రిప్స్, ఎ వి అలెగ్జాండర్ గార్లు సభ్యులు.

లార్డు ఇస్మే, వైస్రాయి ఆంతరంగిక కార్యదర్శి జార్జి ఎబెల్ బుధవారము భారతదేశమునకు బయలుదేరి పోతారు. ముఖ్యాతి ముఖ్యమైన ఢిల్లీ సంప్రతింపులు ప్రారంభము కావడానికి ముందు వీరు ఇద్దరూ వైస్రాయి లార్డు మౌంట్ బాటన్తో బ్రిటిషుప్రభుత్వ తాజా ప్రతిపాదనలను చర్చిస్తారు బ్రిటిష్ మంత్రివర్గ అభిప్రాయములను వారి ధోరణిని వైస్రాయికి నివేదిస్తారు

రాజకీయ, ఆర్థిక, రక్షణ దృష్ట్యా భారతదేశము అవిభక్తముగా ఉండే స్వాతంత్ర్యమును పొందడం వాంఛనీయం, శ్రేయస్కరం అనే ఇప్పటికీ వైస్రాయి మౌంట్ బాటెన్, బ్రిటిషు మంత్రివర్గము కూడా అభిప్రాయపడుతున్నారు వీరు ఈ అభిప్రాయమును మార్చుకున్నట్లు ఈ మధ్య కథనములు ప్రబలంగా ప్రచారము అయినవి. కాని ఈ కథనములకు ఏమీ ఆధారము ఉన్నట్టు కన్పించదు దీనికి మేర ఇప్పటికరకూ బ్రిటిషుప్రభుత్వం మే 16 వ తేదీ ప్రకటనమునే మంత్రివర్గము పరిష్కార మార్గముగా భావించుచున్నది ఇప్పటికరకూ ఈ పథకమును కనక ప్రత్యామ్నాయం ఏమీకయారుకాలేదు బ్రిటిషుప్రభుత్వముగాని, రాజప్రతినిధిగాని భారతదేశముపై ఒక నిర్ణయాన్ని అమలుజరపవలసివచ్చే బాధ్యతను వహించరని అభిజ్ఞవర్గాలు అభిప్రాయం అయితట్టు తెలుస్తున్నది. అలాగని బ్రిటిషుప్రభుత్వము నిర్లిప్తవిధానాన్ని అనుసరిస్తుందని అనుకోరాదు

అధికారదత్తతకు ఉన్న కాలవ్యవధి చాలాతక్కువ. అందుచేత భారతీయులకు ఒక నిర్దుష్టమైన దారి చూపవలసిన బాధ్యత బ్రిటన్పై ఉన్నది ప్రభుత్వం ఆ బాధ్యతనువహించ సిద్ధముగానే ఉంది

తనతో సంప్రతింపులు జరపడానికి రావలసినదిగా వైస్రాయి భారతనాయకులను ఆహ్వానించినట్లు నిమ్లానుండి వెలువడిన అధికారప్రకటన చూచి ఇక్కడ ఎవ్వరూ ఆశ్చర్యపడలేదు. లార్డు ఇస్మే ఇక్కడ భారత వ్యవహారములలో ప్రవేశముగల వారితో జరుపుతూఉన్న సంభాషణల పర్యవసానముగా రాజ్యాంగ విషయక అభివృద్ధి కొంత సాధ్యము అవుతుందనీ ఆ అభివృద్ధి ఫలితముగా అధికారదత్తత కార్యాచరణకు ఉపక్రమించడానికి బ్రిటిషు ప్రభుత్వమునకు సావకాశము ఉంటుందనీ విషయజ్ఞులు భావిస్తున్నారు

లార్డు ఇస్మే ఇక్కడ జరుపుతూఉన్న సంభాషణలు ఊపిరి సలపకుండా ఉండడమే గాక, ప్రయోజనకరముగా కూడా ఉండగలవని అభిజ్ఞవర్గాల అభిప్రాయం లార్డ్ ఇస్మే 8 ఉద్దేశాలతో లండన్ వచ్చాడు భారతదేశ పరిస్థితులు క్షణక్షణానికీ క్షీణించి పోతున్నదని ఇక్కడికి వర్తమానాలు వస్తున్నవి ఆ పరిస్థితులను వివరిస్తూ వైస్రాయి మౌంట్ బాటన్ తమూరుచేసిన నివేదికను బ్రిటిష్ ప్రధాని అట్లీకి అందచేయడం మొదటిపని. వైస్రాయి భారతనాయకులతో జరిపిన సంప్రతింపుల వైనమును తెలుపుతూ ప్రత్యేకముగా ఒక సమగ్రనివేదికను తయారు చేసినాడు ఈని వేదికాంశములను బ్రిటిష్ ప్రభుత్వమునకు తెలియజెప్పడం లార్డ్ ఇస్మే రెండవ పని ఇంక మూడవపని ఏమిటంటే ఆధికారదత్తత కార్యక్రమాన్ని కొనసాగించడానికి చేయవలసిన ఏర్పాటులనుగురించి వైస్రాయి ఒకఅభిప్రాయానికి వచ్చినాడు. ఆ అభిప్రాయములను బ్రిటిషుమంత్రివర్గమునకు తెలిపి వాటిపై బ్రిటిషుమంత్రివర్గ అభిప్రాయములను తెలుసుకొని రావడము.

అధికారదత్తతకు సంబంధించిన ప్రధానాంశములపై అంత్యనిర్ణయములు చేయవలసిన సమయమువచ్చేసరికి భారతనాయకులు తమ విభేదములను దిగమింగుకొని మే 16 వ తేదీ పథకం ఆధారముగా ఒక రాజీకి రాకలుగుతారా, అనే బ్రిటిషు మంత్రివర్గము ఇప్పటికీ ఆశిస్తున్నదని సంగతి సందర్భములను తెలిసినవారుఅంటున్నారు

అధికారదత్తతనుగురించి ఫిబ్రవరి 20 వ తేదీన బ్రిటిషుప్రధాని చేసినప్రకటనలో అలాంటిమరకులూ లేవు 1948 జూన్లోగాని, అంతకుపూర్వంలోగాని, భారతదేశమునుండి వైదొలగడానికి నిశ్చయించుకున్నాం అన్న బ్రిటిషుప్రభుత్వ నిర్ణయాన్ని మాత్రమే ఆప్రకటన తెలియజేస్తున్నది దేశక్షేమానికి రాజకీయఐక్యత అత్యంత ప్రయోజనకరం అనే బ్రిటిషుప్రభుత్వ అభిప్రాయాన్ని ఈప్రకటన తెలిపినప్పటికీ, భావి భారతదేశము విభక్తముగా ఉండవలెనా? అవిభక్తముగా ఉండవలెనా అనే విషయమును నిర్ధారణ చేసుకొనవలసినవారు భారతీయులే అని ఫిబ్రవరి 20 వ తేదీ ప్రకటనము విస్పష్టము చేసినది బ్రిటిష్ మంత్రివర్గ దృక్పథములో తాత్రాపి ప్రధానమైన మార్పు ఏదో వచ్చినదని అనుకోవడానికి దాఖలాలు ఏమీలేవు, కారణాలున్నూ ఏమీ కన్పించవు ఒక్కవిషయం మాత్రం సుస్పష్టముగా గోచరిస్తున్నది భారతదేశ పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్నవి అధికారదత్తతకు గల కాలవ్యవధి బహుకొద్దిగనుక బ్రిటిషుప్రభుత్వము తక్షణము చర్య తీసుకొనవలసి ఉంది. యావత్తు భారతదేశము అధికార బాధ్యతను ఏవిధముగా స్వీకరించవలెను అనే విషయమును భారతనాయకులు త్వరగా నిర్ధారణ చేసుకొనవలసి ఉన్నదని అధికారవర్గాలు అభిప్రాయపడుతున్నారు. వారు తమ అభిప్రాయాన్ని బహిరంగముగానే ప్రకటించినారు కూడా. అధికారస్వీకారమువిషయములో తాము వెంటనే ఒక నిర్ణయమునకు రావలసిన అవసరము ఏర్పడినదని భారత నాయకులు గుర్తించాలని బ్రిటిషు అధికారవర్గమునకు చెందినవారు సూచించుచున్నారు

భారతదేశంపై, భారతీయుల అభిమతానికి భిన్నముగా ఒక పథకాన్ని అమలు చేయడం అనేది వెనక లేదు, ఇప్పుడూ లేదు, ఇంకముందూ ఉండబోదు ప్రస్తుత ప్రమాదభరిత పరిస్థితులలో బ్రిటన్ ఒక నిర్దుష్టమైన మార్గమును చూపవలసివుంటుందని పరిశీలకులు ఉన్న విషయమును ఒక్కముక్కలో చెప్పివేసినారు వీరు మరొక విషయమునుకూడా స్పష్టంగా చెప్పివేసినారు. ముందు జరుగనున్న సంప్రతింపులలో బ్రిటిషు ప్రభుత్వ మే 16 వ తేదీ పథకమును అంగీకరించి, ఆ ప్రకారముగా రాజ్యాంగ సమస్యను పరిష్కరించుకొని అధికారమును స్వీకరించడమా లేక దేశాన్ని ఏకోన్నత పద్ధతిన విభజించుకొని, అధికారాన్ని పొందడమా అన్న విషయాన్ని భారత రాజకీయపక్ష ప్రతినిధులే నిర్ణయించుకోవాలని బ్రిటిషు రాజకీయజ్ఞులు అందరూ అభిప్రాయపడుతున్నారు

జిన్నా ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

యుద్ధేచ్ఛగా పరిపాలన సాగించాలనికూడా పటేల్ గారు అన్నారు. అప్పుడు ఆయన ఉన్న పరిపాలనా యంత్రంతోనే పనిసాగిస్తార ఇప్పుడున్న పరిపాలనాయంత్రం, ఉన్నది ఉన్నట్టుగా తాంటే పోలీసు సిబ్బంది, సైన్యం, బ్రిటిషు పైనికులసహా, తమ అధీనం కావాలని వీరికోరిక ఎందుకిది అంటే దేశంలోని యావన్మందినీ ముఖ్యంగా 10 కోట్ల ముసల్మాన్లను అణచివేయడానికే ప్రతిష్టంభనా పరిష్కారానికీ, శాంతిని కాపాడడానికీ పటేల్ గారి పథకం ఇది అని జిన్నాగారు విమర్శించారు

"పటేల్ గారికి ఉన్నట్టుండి ఎందుచేతనో అధినివేశాధికారాల మీదా, అధినివేశప్రతిపత్తిమీదా మోజు పుట్టింది ఈ మధ్యనే కాంగ్రెసు, దాని సోదర సంస్థలయిన రాజ్యాంగపరిషత్తూ చేసిన తీర్మానాల గతిఏమైందాఅని నేను విచారిస్తున్నాను. రాజ్యాంగ పరిషత్తు ఇప్పుడు కేవలం నిరర్థకంగానే ఉంది. కాంగ్రెసు మురాణతంతు జరుపుతూ ఉంది ఈ రాజ్యాంగపరిషత్తులో భారతదేశము సర్వాధికార స్వతంత్ర రిపబ్లిక్ కావాలని తమ లక్ష్యాన్ని ప్రకటిస్తూ అతిఫలితంగా ఒక తీర్మానాన్ని చేశారు శాంతిని నెలకొల్పడానికి సర్దార్ పటేల్ గారు సూచించిన పథకాన్ని ముస్లిం లీగ్ ఎన్నటికీ అంగీకరించదు ఆయన కేవలము స్వప్నావస్థలో ఉన్నాడని చెప్పాలి

"పాకిస్తాన్లో చేరి ఉండడానికి సమ్మతింపని ప్రాంతాలను బలవంతపరచి హిందుస్తాన్లో ఉండేటట్లు చేయదలచి కాంగ్రెసు, సర్దార్ పటేల్ గారు ప్రకటించారు కాని వారు ఇందుకు పూర్తిగా భిన్నంగా ప్రవర్తిస్తున్నారు విడిపోనిస్తయించుకొన్నవారిని అడిలిస్తున్నారు చెదిరిస్తున్నారు స్నేహితులుగా విడిపోవడానికి వీలులేకుండా చేస్తున్నారు

ఇప్పుడు వీరొక కొత్తమెత్తు చేశారు విభజనను అంగీకరిస్తామంటున్నారు కాని అట్టి విభజనవల్ల పంజాబు, బెంగాల్ కూడా విభాగమౌతుంది సుమా అని బెదిరిస్తున్నారు. ముస్లిమేతరులనుగాని పాకిస్తాన్లో చేరిస్తే అంతర్యుద్ధం తప్పదని ఘోషిస్తున్నారు

"పటేల్ గారు ఒక విషయాన్ని గుర్తించలేకుండా ఉన్నారు. మాకు ఇప్పటికే జాతీయావాసాలు ఉన్నాయి అక్కడే మేము మా జాతీయ రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొనదలచాము పాకిస్తాన్, కోరిక ఈ ప్రధానమాత్రంమీదనే ఆధారపడివుంది పటేల్ గారీ విషయాన్ని గ్రహింపలేకుండా ఉన్నారు పాకిస్తాన్ మాత్రానికి పంజాబ్, బెంగాల్ విభజనమాత్రానికీ ఏమీ సంబంధంలేదు ముస్లిం అధిక సంఖ్యాక రాష్ట్రాల్లో అల్ప సంఖ్యాకులకు న్యాయం జరగదనే వాదనమీద ఈ రాష్ట్రాల విభజన జరగాలని వీరు అంటున్నారు అలాగైతే హిందువులు అధిక సంఖ్యాకులుగాఉన్న రాష్ట్రాల్లో అల్ప సంఖ్యలుగాఉన్న ముస్లింలు, నిమ్నజాతుల వారి మాటేమిటి? అధిక సంఖ్యాకులను మాచి వీరు ఎక్కువగాధీయపడాలి వాస్తవానికి. ఈ విధంగా అయితే దేశము యావత్తు ముక్కలు ముక్కలు అయిపోతుంది. దీన్ని నైతికంగా సమర్థించడానికి వీల్లేదు పైగా ఇందువల్ల సర్వనాశనం తప్పదు ఆర్థికంగా రాష్ట్రాలు విచ్ఛిన్నమైపోవని. రాజకీయంగా ఇప్పటికంటే మున్ముందు మరీ ప్రమాదకరంగా పరిణమిస్తుంది ఈ విభజన

"దేశాన్ని విభజించడానికి పటేలుగారు చెప్పే మరో అభ్యంతరం ఏమిటంటే ఈ విభజన 1948 జూన్లోగా జరగడానికి చాలా ఇబ్బందులున్నవని, ఈ విభజన కొన్ని సంవత్సరాలు జరగాలని వీరు భావిస్తున్నట్టుంది సైన్యవిభజన చాలా కాలం పడుతుందని వీరు అంటున్నారు. బ్రిటిషు ప్రభుత్వం ఏమీ విచారించకుండానే జూన్ 1948 ఆఖరు గడువుగా నిర్ణయించారని నేను విశ్వసింపలేకుండా ఉన్నాను.

"దాదాపు 1940 నుంచీ ఈ విభజన సమస్య దేశం ఎదటఉంది బ్రిటిషుమంత్రివర్గ రాయబారంతో గత సంవత్సరం ఈ సైన్య విభజన సమస్య

ఐక్యకేరళ సాధనకు సర్ సి. పి. అడ్డుపెట్టలేడు

బొంబాయి కేరళసమాజ్లో కొచిన్ మంత్రి ప్రసంగం

బొంబాయి, మే 11 కొచిన్, మంత్రి యును, రాజ్యాంగపరిషత్ సభ్యుడునూ అయిన గోవిందమీనన్ గారు నేటి సాయంత్రం బొంబాయి కేరళీయ సమాజంవారు ఆయన గౌరవార్థం ఏర్పాటుచేసిన ఒక సన్మానసభలో ఉపన్యసిస్తూ, ఐక్యకేరళం భారతసమితిలో అంతర్భాగంగా ఉండడమే తన అభిమతమని వక్కాణించాడు

కొచిన్, తిరువాన్కూర్, బ్రిటిషు మలబార్లను భారతసమితిలో సబ్ ఫెడరేషనుగా ఏర్పాటు చేయవలెనన్న ప్రతిపాదనకు తాను వ్యక్తిగతంగా విముఖుణ్ణనీ, ఐక్యకేరళమును భారత సమితిలో అంతర్భాగంగా ఉండే ఒక యూనిట్గా సంఘటితపరచడమే ఉత్తమమనీ, మీనన్ గారు అన్నారు. భారతదేశంనుంచి బ్రిటిషువారు వైదొలగిన తరువాత, తిరువాన్కూర్ ఒక ప్రత్యేక స్వతంత్రరాజ్యం అవుతుందని సర్ సి పి. రామస్వామి అయ్యర్ గారు చేసిన ప్రకటనగురించి ప్రస్తావిస్తూ, స్వతంత్ర వ్యక్తులుగా తిరువాన్కూర్ గాని, కొచిన్ గాని ఎక్కువకాలం మనజాలవనీ, ఐక్యకేరళం సిద్ధించేదీ లేనిదీ ప్రజలయొక్క ఇచ్ఛాబంధమీదనే ఆధారపడి ఉంటుందనీ, చివరికి హిట్లర్ ముస్సోలినీలాంటి నియంతలే నేలగరచారనీ, ఇట్టి ప్రజాశక్తిని ప్రతిఘటించడం సర్ సి. పి రామస్వామి అయ్యర్ గారి తరంగాదనీ, గోవిందమీనన్ గారు అన్నారు ఉపన్యాసాంతాన, కొచిన్ మహారాజాగారు అవలంబిస్తున్న అభివృద్ధికర విధానాన్ని ప్రశంసించారు, సంస్థానాధిపతులలో యుగధర్మాన్ని గ్రహించికాలానుగుణ్యంగాప్రవర్తిస్తున్నదీ కొచిన్ మహారాజాగారు ఒక్కరేనని శ్లాఘించాడు

గోమేల్ గ్రామవాసులపై సమష్టి జుల్మానా

పెషావర్, మే 11 డేరాఇస్మాయిల్ ఖాన్ జిల్లాలోని గోమేల్ గ్రామనివాసులపై జిల్లాఅధికారులు 8 లేలరూపాయల సమష్టిజుల్మానా విధించారు మే 9 తేదీన యిక్కడ హిందూ నివాసప్రాంతంలో రెండు బాంబుపేలుళ్లు సంభవించాయి తత్ఫలితంగా కొన్ని భవనాలకు నష్టం వాటిల్లింది

మే 31-వ తేదీన కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, మే 12 మే 16 వ తేదీన జరగవలసిన కాంగ్రెసు కార్యవర్గసమావేశం మే 31 వ తేదీనాటికి వాయిదా వేసినట్లు, రాష్ట్రపతి ఆచార్యకృపలాని ప్రకటించాడు సమావేశం ఎక్కడ, జరిగేది తరువాత ప్రకటితమౌతుందని తెలియజేశాడు.

కూలంకషంగా చర్చించాం అంతకుపూర్వం ఎన్నోమాసాలుగా ఈ సమస్యను చర్చించుతూ వచ్చాం. అప్పట్నుంచీ ఈ విభజన ప్రత్యామ్నాయాన్ని బ్రిటిష్ ప్రభుత్వం శ్రద్ధగా జాగ్రత్తగా విచారిస్తూఉంది పైగా ఫిబ్రవరి 20 వ తేదీ ప్రకటనలో అధికారాన్ని రాష్ట్రాలకే అప్పగించిపోవడాన్ని కూడా బ్రిటిష్ ప్రభుత్వం విచారించింది. అలాంటప్పుడు సైన్యవిభజనను బ్రిటిష్ ప్రభుత్వం తప్పక విచారించేతీరాలి సైన్యవిభజన జరగక అధికారదత్తత నిరర్థకం పాకిస్తాన్, హిందుస్తాన్లమధ్య సైన్యాన్ని విభజించడం నాకు అంత కష్టమైన విషయంగా కన్పించడంలేదు.

తాను మహాసాధుపుంగవుడ్నిఅనీ నేను ఒక బ్రహ్మరాక్షసినని సర్దార్ పటేల్ గారు అభివర్ణించారు. మధ్యవర్తి పరిష్కారానికి దేనికి మేము ఒప్పుకోతగదని పటేల్ గారు నిందించారు పటేల్ గారికి సరియైన జ్ఞాపకశక్తి అయినా లేకపోవాలి లేదా కావాలనైనా విషయాలను కప్పిపుచ్చుతూ ఉండాలి"

రాజేంద్రప్రసాద్ రాక

(1 వ పేజీ తరువాయి)

చిరి డా॥ రాజేంద్రప్రసాద్ గారు బండి నుండి దిగిన వెంటనే ప్రధాని శ్రీ టి టి రామస్వామిరెడ్డియార్ డా॥ ప్రసాద్ గారికి పుష్పమాలవేసిరి. తరువాత అనేకులు వ్యక్తిపరంగాను తిరుపట్టిక్కేణి యువక సంఘము, డివిజను కాంగ్రెస్ సంఘాలు మదరాసు మహాజనసభ మున్నగు సంస్థల తరఫునను వారికి మాలలువేసిరి డా॥ రాజేంద్రప్రసాద్ గారు డా॥ రాజన్, శ్రీ కళా వెంకట్రావు, చంద్రమౌళి మాధవమీనన్, మున్నగు మంత్రులతోను అపారళాఖాధికారులతోను యిష్టాగోష్టిగా కొద్దిసేపు మాట్లాడి డా॥ రాజన్ గారి మోటారులో ఆయన యింటికి వెళ్లిరి

రాష్ట్ర ఆహార పరిస్థితి

మద్రాసు మంత్రులతో రాజేన్బాబు సంభాషణలు

మద్రాసు, మే 12 నేడు దయం 9½ గంటలకు డా॥ రాజేంద్రప్రసాదుగారు సెక్రటేరియట్కు వచ్చి కార్యాలయమందిరమును, మద్రాసు మంత్రులతోను, అధికారులతోను ఆధిక ఆహార ఉత్పత్తిని గూర్చి గంటన్నరసేపు చర్చించిరి. రాజేంద్రప్రసాదుగారు తాపాలను ఎన్ని ఎకరాలు అధికంగా సాగుచెయ్యదలిచారు, ఎంతఖర్చు చేయుచున్నారు ఎకరానికి ఎంత అధికపంట రాగలదు అని ముఖ్యముగా అడిగినట్లు తెలియచున్నది మద్రాసుప్రభుత్వ వివిధశాఖలవారు, ఆహారశాఖతోసహా అంకెలను, పరిస్థితులను వివరిస్తూ కాగితములు తెచ్చిరి తొలత పంటకు ఎరువు అవసరమౌటట్టి ఈ రాష్ట్రములోని పేరుకెనగిట్టు మున్నగు ఎరువులను ఇతరరాష్ట్రములకు ఎగుమతిగా పండ చేయవలెనను విషయము చర్చింపబడెను అనంతరము నూతుల కొత్తగా ఎన్ని త్రవ్వబడెను ఎంత చెచ్చింపబడెను అన్నది చర్చించిరి మురుగునీటివల్ల పంట మునిగిపోకుండా చర్యతీసుకొనుట విషయంకూడ ప్రతివాదనలను అధికారులు తెలిపిరి సముద్రములోనికి నీరు చాలభాగము వృథాగాపోవుచున్నదనియు, దానిని సాగుకు వినియోగించు ప్రాజెక్టు సత్వరము అమలుపరచవలెనని గ్రామాభివృద్ధి మంత్రి శ్రీ గో॥ పేముల కూర్మయ్యగారు తెలిపిరి సస్యాభివృద్ధి కార్యక్రమము క్రింద ఏర్పరిచిన పంచవర్ష ప్రణాళిక ప్రకారము 2½ కోట్ల రూపాయలు 1947—48 సం॥ మున ఈరాష్ట్రమున వెచ్చింపబడుచున్నదని సభవారికి ఆహారశాఖ ఉద్యోగులు నివేదించిరి నిర్ణయము లేవియు జరగలేదు లేవు సంప్రదింపులు తిరిగి జరుగగలవు

ప్రభుత్వ ప్రకటన

నేడు దయం ఇండియా ప్రభుత్వ సభ్యులగు డా॥ రాజేంద్రప్రసాదు గారితో రాష్ట్రప్రభుత్వంవారు జరిపిన ఆహారధాన్యాల పరిస్థితుల గూర్చి సంప్రదింపుల విషయమయి ప్రభుత్వం వ

గృహదహనం

అమృతసర్ మతకల్లోల పరిస్థితి

వైస్రాయితో పంజాబ్ గవర్నర్ సంభాషణ

అమృతసర్, మే 11 రాత్రి కర్ఫ్యూ శిథిలములలో ఉండగానే ఇండ్లకు నిప్పు ముట్టుకొన్న కేసులు రెండు జరిగినవి. నగరపు శాంత్వాలీకి సమీపములో ఉన్న ఒక పెద్ద సౌధము రాత్రి 2 గం దాటిన తర్వాత సంపూర్ణముగా తగలబడిపోయింది. మునిసిపల్ ఫయిర్ బ్రిగేడ్ వారున్నూ, సేవాసంఘ ఫయిర్ బ్రిగేడ్ వారున్నూ ఒక గంటన్నరసేపు తంటాలుపడి మంటలను చల్లార్చినారు.

ఒక ఇంట్లో బాంబుప్రేలి బయటతలుపుముట్టుకొన్నది వెంటనే పోలీసులు వచ్చి మంటలను ఆర్పివేసినారు.

ఈరోజున కర్ఫ్యూను సడలించిన సమయములో అనగా ఉదయము 9 గంటలు లగాయతు మధ్యాహ్నము 12 గం లోపల ఆయా ప్రదేశాలలో దెబ్బలాటలు జరిగి 8 చనిపోయినారు. మరి 8 గాయాలు అయినవి.

నిన్నటి రాత్రి రెండు పర్యాయములు ప్రేలినవి.

ఈరోజు మధ్యాహ్నము రెండుగంటలు అయ్యేసరికి ఇండ్లకు నిప్పుపెట్టిన కేసులు పదన్నీ, బాంబులతో పాడుచుకొన్న కేసులు పదన్నీ మొత్తము ఇరవై సంఘటనల సంప్రాప్తము అయినవి. గాయాలు అయిన వారు యిద్దరు చనిపోయినారు. రామతలాయి సరస్సులో ఒక శవాన్ని పోలీసులు స్వాధీనము చేసుకొన్నారు

కొత్వాలీకిన్నీ, టపుకాహా లకున్నూ సమీపములోఉన్న చేనేత కార్ఖానాకు నిప్పు ముట్టుకొన్నట్టు రాత్రి రెండు గంటలు దాటినతరువాత వర్తమానము వచ్చింది ఆ మంటలు పక్కనుఉన్న కొయ్యసామానుల దుకాణానికి వ్యాపించి రెండు కొట్లున్నూ ఒక గంటన్నరసేపు తగలబడి పోయినవి చాలా నష్టముఅయింది.

అదే సమయములో మరొకచోట నిప్పు ముట్టుకొన్నట్టు వర్తమానము వచ్చింది. అయితే ఆ మంటలను పోలీసువారు వెంటనే చల్లార్చగలిగినారు. ఆలేనట్టము కాలేదు. కలుపులు మాత్రము తగలబడిపోయినవి.

కర్ఫ్యూను సడలించగానే ఇండ్లకు నిప్పు అంటుకొన్నట్లుగానూ, అక్కడక్కడ దెబ్బలాటలు జరుగుతూ ఉన్నట్లున్నున్నవర్తమానాలు రావడము మొదలుపెట్టినవి. ఒక బండితోలేవాణ్ణి చంపివేసినారు. ఆ బండికి కట్టిన గుర్రము తన యజమాని శవముతో సహా బండిని పోలీసుస్టేషన్ దాకా లాగుకొని వచ్చి ఆగిపోయింది. అందరు అందరూ ఆశ్చర్యపోయినారు. ఇంకొకచోట మరి ఒక బండివాణ్ణి ఘోరముగా కొట్టినారు ఆబండిలో ఉన్న మరొకరి చేతికి గాయాలు అయినవి ఇంకా బాకుపోట్లు అయిన 7 కేసులు తెలియవచ్చినవి. అందులో ఒకరు చాలా ప్రమాదావస్థలో ఉన్నారు.

తిరిగి అల్లరులు ఆరంభమైందిలగాయితూ అనగా శుక్రవారము మొదలు ఇంతవరకున్నూ చనిపోయినవారు 17 మంది. గాయాలు అయినవారు 22 మంది.

ఒక పెద్ద గుడ్డల వర్తకుడి సౌధములో పికెటుడ్యూటీలో ఉంటూ ఉన్న పోలీసులు ఉంటూ ఉన్నారు పగలు పదకొండు గంటలప్పుడు హఠాత్తుగా ఆ సౌధము తగలబడడము మొదలుపెట్టింది వెంటనే ఫయరు బ్రిగేడ్ వారు వచ్చి నిప్పు ఆర్పడానికి ప్రయత్నాలు చేసినారు. ఆ సౌధము తాలూకు కొయ్యసామాను అంతా తగలబడిపోయింది సుంటలు ఆర్పుతూ ఉన్న సమయములో దుండగులు రాళ్లు కొట్టటంసాగించినారు. పోలీసులు తుపాకులు కాల్చినారు.

మరొక ప్రదేశములో మూడు దుకాణాలు సంపూర్ణముగా తగలబడిపోయినవి కిందటి మార్చిమాసములో జరిగిన అల్లరులలో ఘోరముగా నష్టపడిపోయినకత్రా కరంసింగ ప్రాంతములో అయిదుచోట్ల నిప్పుముట్టించే ప్రయత్నాలు జరిగినవికాని ఇండ్లు తగలబడిపోలేదు

దేవతాసంబంధమయిన మందిర ప్రాంతములో నిప్పు పెట్టడానికి ప్రయత్నము చేసినారు కాని సాగలేదు

పోలీసులున్నూ, మిలటరి వారున్నూ బందోబస్తుగా ఆయావీధులలో గస్తీతిరుగుతూ ఉన్నారు. ముగ్గురిని తుపాకులతో బెదిరించిపట్టుకొని అరెస్టుచేసినారు. ఒక రాజకీయ సంఘానికి సంబంధించిన వాలంటీరును యూనిఫారములో ఉన్నవాణ్ణి అరెస్టుచేసినారు.

నిన్నటిదినము డైరెగంజ్‌లో జరిగిన సేరానికి విధించిన సమిష్టి జుల్మానా 5400 రూపాయలు వసూలు అయినవి.

గాయపడినవాడు ఒకడు సాయంత్రము ఆస్పత్రిలో చనిపోయినాడు ఒకవర్గము వారు గాయపడిన ఒక వ్యక్తిని ఆస్పత్రిలో చేర్పించడానికి వెళుతూగలభా చేయవలెనని ప్రయత్నము చేసినారు కాని పోలీసులువారిని వెంటనే చెదరగొట్టినారు

జిల్లామేజస్ట్రేటు యీరోజున కర్ఫ్యూ సమయములో తిరగడానికియిచ్చే అన్ని రకాలరహదారీచీట్లనూ రద్దు చేసివేసినాడు ముఖ్యమైన పబ్లిక్ ఉద్యోగస్థులకున్నూ, డాక్టర్లకున్నూ ప్రభుత్వఉద్యోగస్థులకున్నూ తప్ప మరెవరికిన్ని కర్ఫ్యూసమయములో బయటికి పోవడానికి రహదారీచీట్లను యివ్వలేదు.

ఒక పోలీసును పనిలోనుంచి బర్తరఫు చేసినారు. మరియొకపోలీసును అరెస్టు చేసినారు. దుండగులను ప్రోత్సహించినారనే నేరానికి ఈవిధముగాచేసి యీ పోలీసులనిమయము దర్యాప్తు చేస్తున్నారు.

బాకుపోట్లు

లాహోరు, మే 11 రాత్రి బాగా పొద్దుపోయినతరువాత ఒకరిని బాకుతో పొడిచినారు. ఆబాకుపోటు గాయాలు అయినవాణ్ణి ఆస్పత్రిలో చేర్పించడమున్నూ జరిగింది ఈసందర్భములో ఉభయ వర్గాలవారున్నూ ఆప్రదేశములో పోగు అయినారు అయితే పోలీసులు వెంటనే వచ్చి వారిని వెళ్లగొట్టినారు.

పంజాబు పరిస్థితిగురించి వైస్రాయితో గవర్నర్ చర్చ

సిమ్లా, మే 11 పంజాబ్ గవర్నర్ అయిన సర్ ఇవాన్ జెంకిన్స్‌గారు ఇవాళ ప్రొద్దున సిమ్లా చేయకున్నపిమ్మట లార్డు లూయీ మౌంట్‌బాటెన్‌తో సంభాషణలు జరపడానికి రాజప్రతినిధి భవనానికి వెళ్లాడు.

ఈ సమావేశంలో పంజాబు పరిస్థితి గురించి చర్చ జరిగిఉంటుందని వేరే చెప్పనవసరంలేదు.

ఇవాళ ప్రొద్దున లార్డు మౌంట్‌బాటెన్, పండిట్ జవహర్లాల్ నెహ్రూ, సర్ ఇవాన్ జెంకిన్స్‌గారలు కలిసి భోజనం చేశారని తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ నేటిరాత్రి ఢిల్లీకి బయలుదేరుతాడు.

కేంద్ర శాసనసభా సభ్యుడైన డి.వాస్, చమన్‌లాల్‌గారు ఇవాళ సిమ్లానుంచి బయలుదేరేముందు నెహ్రూను ఆబాద్‌గారిని కలుసుకున్నారు చమన్‌లాల్‌గారు, షేక్ అబ్దుల్లాపార్టీకి చెందిన కొందరు జాతీయ సేవకుల విచారణ సందర్భంలో వారి తరపున డిఫెన్సు ఏర్పాటుచేయడంకోసం ఢిల్లీ మీదుగా శ్రీనగర్ వెళ్తున్నారు.

లాహోరు పరిస్థితులు

వార్తల సెన్సారు పొడుగింపు

లాహోరు, మే 10 పంజాబు అల్లరులకు సంబంధించిన ఫొటోగ్రాఫులు కానీ వార్తలుకానీ ముందుగా సెన్సారు కావలెనే ఉత్తరువును పంజాబు ప్రభుత్వము వారు ఇంకా 15 రోజులు పొడుగించినారు.

పంజాబు ప్రభుత్వమువారు ప్రజారక్షణాశాసనముకింద వార్తావెట్టు రైల్వే కార్మికుల గ్రేడ్ యూనియన్ సాధారణ కార్యదర్శి జగదీశచంద్ర డాంగ్‌నూ డివిజనల్ ఆర్గనైజర్ ఓంప్రజాశ్‌నూ ఒక మాసమురోజులు నిర్బంధములో ఉంచినారు.

వార్తావెట్టు రైల్వే కార్మికులు మే 15వ తేదీన ప్రభుత్వదమనవిధానానిరసనదినముగా పాటించదలచినారు.

పంజాబుపట్టణ ప్రాంత నష్టపరిహార శాసనము

లాహోరు, మే 10 పంజాబురాష్ట్రిలో అల్లరులు జరిగిన పట్టణాలలో నష్టపడిపోయిన కట్టడాలు మొదలైనవాటినీయింకా యితర కళలరాశులనూ వెంటనే తొలగించేటందుకుగానూ పంజాబు గవర్నరు పంజాబు నష్టప్రాంత పరిహారశాసనము అనే ఒక నూతన శాసనాన్ని చేసినాడు.

పట్టణాలలో అధికారులు నష్టపడిపోయిన ఆస్తులను యితర కళలరాశులను వెంటనే తొలగించి అవసరమైన చర్యలు తీసుకొనేటందుకు ఈశాసనము భారతదేశ ప్రభుత్వశాసనము 93 సెక్షను అనుసరించి చేయడమైనది. ఈశాసనము పంజాబు రాష్ట్రములో ఉన్న అన్ని పట్టణప్రాంతాలకున్నూ అన్వర్తిస్తుంది రాష్ట్రీయ ప్రభుత్వమువారు ఏ ఏ పట్టణ ప్రాంతాలలో ఎప్పుడెప్పుడు అమలుపరిచేదీన్నీ ప్రకటనము చేస్తారు

ఢిల్లీనగర బందోబస్తు

మూడు నిషేధపుటుత్తరువులు

న్యూఢిల్లీ, మే 10 ఢిల్లీలో రెండు మాసాలవరకున్నూ అనగా జులై 6 వ తేదీవరకున్నూ ఎవరూ తుపాకులు మొదలయిన ఆయుధాలను పట్టరాదనిన్నీ రాళ్లు పోగుచేయరాదనిన్నీ ఒక ఉత్తరువున్నూ లాఠీలను దిగుమతిచేయడము కానీ తమవద్ద ఉన్నవాటిని యితరులకు ఇచ్చివేయడము కానీ, లోహపు దిమ్మెలను కానీ, పదును అయిన అంచులుఉండే ఖడ్గములను కానీ ఆయుధాలను కానీ జులై 8 వ తేదీవరకున్నూ దిగుమతిచేయరాదని రెండో ఉత్తరువున్నూ రహదారులలో పదిమంది కానీ పదిమందికన్నా ఎక్కువమంది కానీ జులై తొమ్మిదోతారీఖువరకు ఊరేగింపులు సాగించరాదనిమూడో ఉత్తరువున్నూ ఢిల్లీ నగర ఛీఫ్‌కమిషనరు 144 సెక్షన్‌కింద ప్రకటనము చేసినాడు

ఈ మూడు ఉత్తరువులున్నూ ఢిల్లీ మున్సిపల్ పరిహద్దులలోనూ న్యూఢిల్లీ పరిహద్దులలోనూ సాధ్రా మున్సిపల్ పరిహద్దులలో ఢిల్లీ పడమటిభాగము సివిల్ లైన్స్ ప్రాంతములో నూ ఢిల్లీ ఫోర్టు కాంటోన్‌మెంటు ప్రాంతములలో నూ అమలులో ఉంటవి

నవకాళీకి కత్తుల పెట్టెలు

కలకత్తా, మే 11 నవకాళీలోను చౌముహానీలోను గల కొందరు దుకాణదారులకు సైజాముర్రాష్ట్రములోని సైజాముబాదునుండియు మజీరాబాదు నుండియు 8 బంగీలు పంపబడెను. ఈపెట్టెలలో ప్రాణాపాయకరములైన ఆయుధములు కలవని అనుమానింపబడెను.

డక్కాలోని ఒక బ్యాంకు అడ్రసుకు కత్తులు గల మూడు పెట్టెలు నిజామాబాదునుండి పంపబడెను. ఇవి డెలివరీచేయబడక పోస్టాఫీసులోనే ఉంచబడెను. పైజెప్పిన 8 పెట్టెలు కూడా బట్వాడా కాకుండా నిలిపివేయబడెను.

కన్సర్వేటివ్‌ల ఆర్థిక విధానం

బట్లర్‌కమిటీ నివేదిక

లండన్, మే 11 కన్సర్వేటివ్ పార్టీ శ్రామికవిధానాన్ని నిర్ణయించేందుకై గత సంవత్సరం నియమింపబడిన ప్రత్యేక సంఘం యివ్వాళ ఒక ప్రకటన విలువరుస్తూ అందు 'పారిశ్రామిక ప్రణాళిక'ను నిర్వచించింది. ఈసారి జరిగే ఎన్నికల ఫలితంగా కన్సర్వేటివ్‌లు అధికారంలోకి వస్తే, ఇప్పుడు లేబరుప్రభుత్వం జాతీయం చేసిన పరిశ్రమల నన్నింటిని, కన్సర్వేటివ్‌లు విజాతీయం చేయించదనే సూచనలు యీ ప్రణాళిక యిందు కానవస్తున్నాయి. ఈ ప్రణాళికను తయారుచేసిన ప్రత్యేక సంఘానికి నాయకుడు రిచర్డు ఆస్టిన్ బట్లర్.

"ఇప్పుడు జాతీయం చేయబడిన గనుల నన్నింటిని, పూర్తిగా ప్రభుత్వపరంలో లేకుండా చేయము. కాని ప్రభుత్వాధిపత్యంక్రింద యీ గనుల పరిశ్రమ లెలా నడుస్తున్నాయో సమగ్రమైన విచారణ జరుపుతాము ప్రభుత్వం తరఫున యీ గనుల పరిశ్రమ సాగిస్తున్న బోర్డుకు విశేషాధికారాలు లున్నాయని మా అభిప్రాయం."

"ఇంగ్లాండు బ్యాంకును ప్రభుత్వాధిపత్యంనుంచి తొలగించి ప్రైవేటుసంస్థ రోడ్డు రవాణాకు (దీన్ని జాతీయం చేయాలనే ప్రయత్నం యిప్పుడు జరుగుతోంది) కొన్ని పౌరవిమానయాన సంస్థలకు, లిబరుపూల్ ప్రత్తి మార్కెట్లకు, ఎక్కువ స్వాతంత్ర్యాన్నిస్తాము"

"ఇనుము, ఉక్కు పరిశ్రమలను జాతీయం చేయడానికి మేము సమీరా ఒప్పుకోము." యిది కన్సర్వేటివ్ పారిశ్రామిక విధానంగా యీ ప్రత్యేక సంఘ సభ్యులు తాము వెలువర్చిన ప్రకటనలో తెలియజేశారు.

కార్మిక ప్రణాళిక

(1) ప్రతికార్మికుని, అతని కుటుంబానికి, వృత్తి స్థిరత్వాన్ని కల్పించాలి

(2) తన పనిని ప్రతికార్మికుడు సమర్థనీయంగా నిర్వహించేందుకుగాను అతనికి ఆకర్షణీయమైన వేతనమివ్వాలి

(3) అంతకన్నా మంచి ఉద్యోగాలు లభించే అవకాశాలు కల్పించాలి.

(4) కార్మికునిపట్ల ఉచితమైన గౌరవం, మర్యాద చూపాలి అంతేగాని ఉత్పత్తిసాధనమైన యంత్రంలో ఒక పని ముట్టుగా కార్మికుని పరిగణించగూడదు.

దేశీయవైద్యపరీక్షాఫలితాలు

ఏప్రిలు పరీక్షలందు యీ దిగువనెంబర్లు గలవారు ఉత్తీర్ణులయ్యారు

ఎల్ ఐ. ఎం. 1 వ ఏడు

2 3 5 to 13 15 17 23 to 26 28 to 31 35 37 39 to 42 43 47 to 49 51 to 54 56 to 58 60 to 62 64 to 72 74 75 78 79 82 83 85 to 87 89 90 92 94 96 to 98 102 to 105 107 to 109 111 112 115.

2 వ సం॥ పరీక్ష

116 to 119 121 126 to 127 133 to 140 146 to 148 150 to 153 157 to 163 165 166 మరియు 168.

3 వ సం॥ పరీక్ష

170 171 174 to 180 183 to 185 187 to 215 218 220 మరియు 221.

4 వ సం॥ పరీక్ష

224 225 to 228 230 to 232 238 240 242 247 248 251 to 253 255 257 to 259 మరియు 262 to 265



బాబూ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతను ఈ 12-న మదరాసులో జరిగిన అఖిల భారత కో ఆపరేటివ్ రెజిస్ట్రార్స్ కాన్ఫరెన్సు సందర్భంలో తీసిన ఫోటో

"సహకారోద్యమమే నూతన ఆర్థికవిధానానికి పునాది"

సహకార రెజిస్ట్రారుల సభను ప్రారంభిస్తూ మద్రాసు ప్రధాని ఉపన్యాసం

వివిధగ్రామవృత్తులలో సహకారోద్యమం వ్యాపించాలని రాజెన్‌బాబు సూచన

మదరాసు, మే 12 అఖిల సహకారసంఘాల రిజిస్ట్రారుల సభ నేడు డా॥ రాజేంద్రప్రసాదుగారి అధ్యక్షతను జరిగెను వారు, మదరాసు ప్రధాని, మంత్రి చంద్రమౌళి, సర్ ఫెరోజ్ కారి గేటుగారు ఎస్ వై కృష్ణస్వామిగార్లు పింటరా వేదికపైకి రాగానే శ్రీ వాడ్రేవు రామమూర్తిగారు పూలమాలచేసి స్వాగతమిచ్చారు. సుమారు 80 మంది ప్రతినిధులు వివిధ రాష్ట్రాలవారు సంస్థానాలవారు సభకువచ్చిరి.

ప్రధాని ఉపన్యాసం

ప్రధాని ఓమందూరు రెడ్డిగారు నేడుదయం 10 వ సహకార సంఘ రిజిస్ట్రారుల సభ ప్రారంభోపన్యాసము నొసంగుచు యిట్లు తెలిపిరి —

మనదేశంస్వాతంత్ర్యం త్వరలో బడయనున్నందున ఉత్తర దక్షిణ పడమర ప్రాంతాలకున, వివిధసంఘాలకు జాతులకు భాషలవారికి గల భేదాలు తొలగించి ఐకమత్యమునకుపాటుబడవలసినఅవసరంఎంతో గలదు. రాజకీయసభలందే కాక, యిటువంటి రాజకీయేతర సభలకు గూడ ఇండియాలో అన్ని ప్రాంతాలవారు ఎక్కువమంది వచ్చిన, అటువంటి ఐకమత్యానికి తోడ్పడును

సహకారోద్యమము 43 సం॥ల నుండి యీ దేశంలో అధికార అనధికార పెద్దల సహాయంతో బాగుగ అభివృద్ధి చెందుచున్నది కొన్ని రాష్ట్రాలలో బాగుగ అభివృద్ధిచెంది కొన్నింట వెనకపడింది. కాని స్థిరంగా నాటుకపోయిందని యిపుడు చెప్పవచ్చును. ఇంతవరకు మనం సహకార పరపతి సంఘాల విషయమునకే ఎక్కువ కృషిచేయుచున్నాము.

ఉ వి. సహకార సంఘాలు

కొన్ని ప్రాంతాలందు వాణిజ్యక్రెడిటు సంఘాలు విరివిగా స్థాపించి ఎక్కువ పెట్టుబడి పెట్టుటకూడా జరిగింది. సహకారోద్యమమునందు ప్రాడ్యూసరు కన్యూమరు సహకార సంఘాలు ఒక నూతన ప్రయత్నంగా తలపెట్టబడినవి. ముంబాయిలో నివి చాల జయప్రదంగా కొనసాగినవి సర్కారులందు మాత్రం దురదృష్టవశాత్తు అనుకూల సమయాన ప్రారంభించిబట్టి కుశీకీతులగు ఉద్యోగసిబ్బంది లేకపోబట్టి తాత్కాలికంగా కొన్నింటిని నిలిపివేయవలసివచ్చింది. కాని ఆ సంఘాల ముఖ్యోద్దేశము ప్రశంసింప దగింది. అవి తప్పక విజయ మొందగలవని నాకు నమ్మకం గలదు ఈ రాష్ట్రంలో సహకార సంఘాలు సాలునకు 25 కోట్లు వ్యాపారం చేస్తున్నాయని చెప్పుటకు గర్వించుచున్నాను. భూ తనఖా బ్యాంకులందు 8 కోట్లు, చేనేతసంఘాలందు 4 కోట్లు, పాల వ్యాపార సంఘాలందు ½ కోటి, కాని యిది చాలదు సహకారోద్యమం రైతులతో ఐక్యంకావాలి. సహకార సంఘాలుగూడ రైతులవద్ద మార్కెటు వడ్డీకన్న రెండింతలు వడ్డీ పుచ్చుకుంటున్నవని చాల విచారంగానుంది యీ పరిస్థితి మారాలి.

"సహకార సంస్థలు మామూలు వర్తకుల వ్యాపారానికి అడ్డు వస్తున్నవను కారణమున సహకార సంస్థలకు కొన్ని బ్యాంకులు ఋణాలివ్వ నిరాకరించుచున్నవి. వాటికి నేను ప్రభుత్వం తరఫున హెచ్చరించదలచితిని. బ్యాంకులు స్వలాభపరులకు అడతిదారులయి ప్రజల స్వయంకృషి అభివృద్ధికి నిరోధం కలిగింపదలచి సహకారోద్యమం పెరగకుండా చేసినచో ఎంత మాత్రం సహించము. ఇండియా ప్రభుత్వం వారు యీ సంగతి గమనించి తగు చర్య దీనుగోవాలని కోరెదను. ప్రభుత్వాలయొక్క భీమా కంపెనీల ఆర్థిక వ్యవహారాలన్నీ సహకార బ్యాంకుల ద్వారా జరిగేకాలం రాగలదు భారత ఆర్థిక నిర్మాణం పునాదులు సహకారోద్యమంపై ఆధారపడియుండును ఇందు పెట్టుబడిదారుల స్వలాభ కాంక్ష యుండదు, సమష్టి ప్రయోజనాదర్శం ప్రబలంగా నుండును. వ్యక్తిలాభాపేక్ష లేక అధికసంఖ్యాకులకు విశేష లాభం చేకూర్చే ఆదర్శంతో పని జరుగును అదియే ఆర్థికాభివృద్ధికి అవసరం. అంతకన్నా చెప్పదగ్గదేమంటే విస్తవంయొక్క బాధలు అనుభవించకుండా సహకారోద్యమంద్వారా దేశంలో నూతన ఆర్థికపథకం స్థాపించవచ్చునని నమ్మకం కల్గుచున్నది మన దేశంలో గ్రామాలన్ని బెంగాలులో సర్ దేవిడు హేమిల్టనుగారు కట్టినటువంటి ఆదర్శగ్రామాలుగా నుండాలని నేను వాంఛించుచున్నాను.

సహకార ప్లానింగుకమిటీవారి శిఫార్సులను చర్చించుటకు 11రాష్ట్రాలప్రతినిధులు 11 సంస్థాల ప్రతినిధులేకాక కేంద్రప్రభుత్వం, కేంద్ర వ్యవసాయపరిశోధనసంఘం, మార్కెటింగుబోర్డు, రిజర్వుబ్యాంకు ప్రతినిధులందరు అనుభవజ్ఞులు వచ్చియున్నారు గనుక, వారు యీసభలో గావించే నిర్ణయాలనీ కేంద్రరాష్ట్రి ప్రభుత్వాలు శ్రద్ధగా గమనించునని నమ్ముచున్నాను.

ధాన్యంధర పెంచాలి

ప్లానింగుకమిటీవారి శిఫార్సులలో పెక్కింట ప్రభుత్వఆర్థికసహాయం ఆకర్షించబడినది. నూతన పథకం ఎవరు తయారుచేయుచురో వారి సదరు పథకంయొక్క ఖర్చులు ఎక్కువభాగం భరించాలి. సహకారోద్యమం స్వయం సహాయంపై ఆధారపడియున్నదని మరువరాదు. జీవితావసరాలన్నింటికి, అన్ని వ్యాపారాలందు సహకారవిధానం అనుసరించాలి. సహకారోద్యమ లాభాలు బాలురకు పెద్దలకుగూడ నచ్చజెప్పాలి. అధికారులకు ఉద్యోగులకుగూడ సహకార మూలసూత్రాలలవరచాలి. సహకారోద్యమం బాగుగ అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ సహాయం కొంతకాలం అవసరమని నాకు తెలుసు రాష్ట్రి ప్రభుత్వాలు, సంస్థానాల ప్రభుత్వాలు చేయగల ఆర్థిక సహాయం చాలకొద్దిగనుండును. వాటి రాబడి తక్కువ దానికి మించిన ఖర్చులుండును కనుక కేంద్రప్రభుత్వంవారు, మన ప్రియనాయకుడు గౌ॥ రాజేంద్రప్రసాదుగారి నాయకత్వమున రాష్ట్రిప్రభుత్వాలలోటు తీర్చి, సహకారోద్యమ సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుటకు తగు సహాయం చేయుదురని నమ్ముచున్నాను.

"వారి నాయకత్వాన మనమంతా చాల మేలు బడనితిమి రాజకీయ స్వాతంత్ర్యానికై వారుచేసిన కృషికిగాను తీసికోగాక యావద్భారతం వారికి ఋణపడియుంది. మనదేశం మనం పాలించుకునే హక్కు సాధించితిమి. అది వారి సలహాలు, వారిత్యాగంయొక్క ఫలితమే. ఈ గడ్డలో జులలో భారతదేశాన్ని కరువుకి దూరంగానుంచగల్గింది. వారు ఆహారశాఖాపరిపాలనసమర్థతతో నిర్వహించుటవల్లనే. కాని, వారికో మనవి వ్యవసాయదారునికి సరసమగుధర యిచ్చి ఎక్కువ పంట పండించుటకు ప్రోత్సాహకరంగా నుండేటట్లు ఆహార ధాన్యాలధర కొంచెం పెంచాలని కోరెదను"

అని చెప్పి యీ రాష్ట్రంలో ప్రథమసారి ఈ సభ జరిపించినందుకు ఇండియా ప్రభుత్వంవారికి కృతజ్ఞత తెలిపిరి

రాజేంద్రప్రసాద్‌గారి అధ్యక్షోపన్యాసం

సహకారోద్యమం వివిధ గ్రామవృత్తులలో వ్యాపించుటకు, దేశీయార్థికాభ్యున్నతికి అనుగుణ్యంగా సంస్కరించబడాలని భారతప్రభుత్వపు ఆహారశాఖా సభ్యులు డా॥ రాజేంద్రప్రసాద్ గారు తమ అధ్యక్షోపన్యాసంలో ఉద్ఘాటించిరి

సహకారమనేది ఒక ప్రత్యేక తరహా జీవితవిధానంగా పరిగణించబడవలసిన అగత్య మున్నదనిరి.

సహకారోద్యమారంభంలో అది ఒక్కటే ప్రభుత్వాన్నీ ప్రజలనూ సన్నిహితం చేయ్యగలిగిన పరికరంగా ఉపకరించిందనిరి.

గత అర్థశతాబ్దపు అనుభవాన్నీ ఉద్యమంలోని పరిణామాలనూ వివరించి డా॥ రాజేంద్రప్రసాద్ ప్రస్తుత సమావేశం పరిశీలించవలసినవి మూడు ముఖ్యసమస్యలున్నవని చెప్పిరి. మొదటిది సహకార సంస్థల ఉత్తరవాదం (లయబిలిటీ) పరిమితంగా ఉండవలెనా లేక పరిమితంలేక ఉండవలెనా? రెండవది సహకారోద్యమం స్వచ్ఛంద సభ్యత్వంపై ఆధారపడి ఉండవలెనా లేక నిర్బంధ ముండవలెనా? మూడవది సహకారసంస్థల వ్యవహారాలలో ప్రభుత్వజోక్యం యెంతవరకూ ఉండవలెను?

సభ్యత్వం విషయంలో సహకారోద్యమం నిర్బంధ సూత్రంపైని ఆధారపడినదనీ అందువల్ల స్వచ్ఛంద సభ్యత్వమే ఉండాలనీ డా॥ రాజేంద్రప్రసాద్ తమ అభిప్రాయం తెలిపిరి.

భారతదేశంలో సహకారోద్యమ చరిత్రను, తదనుభవాలను డా॥ రాజేంద్రప్రసాద్ వివరించిరి

1904 చట్టం కింద పరపతి సహకార సంఘాలు (లో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు) ప్రారంభించబడినవి. అది నిర్నిబంధ ఉత్తరవాదముతో (అన్లిమిటెడ్ లయబిలిటీ) గ్రామసంఘాలుగా మాత్రమే ప్రారంభమైనవి. 1912 లో ఆపరేటివ్ సొసైటీస్ ఆక్టు కింద పరపతికి ఇతరత్రా స్థాపించబడిన సహకార సంఘాలను ప్రభుత్వం గుర్తించింది. గ్రామపట్టణ సంస్థల మధ్య తారతమ్యాలు రద్దయినవి

1919 లో సహకారశాఖలపై అధికారం కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రి ప్రభుత్వాలకు సంక్రమించినది 1929 వరకూ క్రమక్రమంగా సహకార సంస్థలు అభివృద్ధిగాందినవి. కాని 1929 ఆర్థిక దుస్థితిమూలంగా కొంత దెబ్బతిన్నవి.

ప్రభుత్వజోక్యం, సహాయం పెరిగినది. యుద్ధకాలంలో అపూర్వావకాశములు లభించి సహకారసంస్థలు బలపడినవి. యుద్ధానంతరం వీనిని గతానుభవాలను దృష్టిలో ఉంచుకుని దేశీయాభ్యున్నతికి అనుగుణ్యంగా సంస్కరించవలెను.

కో ఆపరేటివ్ ప్లానింగ్ కమిటీవారు సహకారసూత్రాలను నిర్వచించి దానిని బట్టి భారతదేశానికి ఈ ఉద్యమం ఎంత అనువైనదో మన సమస్యలను పరిష్కరించుటకు ఇది ఎంతటి ఉత్కృష్టసాధనమో బోధపడుతుంది.

సైకమిటీయే కాక వ్యవసాయక ఆర్థికోపసంఘం సమర్పించిన నివేదికను బట్టి గూడ సహకారోద్యమానికి మూలంగ్రామ రైతే. వ్యష్టిగానిరుపాయుడైన రైతుసహకారంవల్ల బలవంతుడౌతాడు సహకారోద్యమం వ్యక్తిగత స్వేచ్ఛకూ, సంఘశ్రేయస్సుకూ కూడా అవకాశమిస్తుందా ఇంతకుమించిన ఉత్తమ జీవన విధానం ఉండబోదు దీనిని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్సహకారోద్యమాన్ని సంస్కరించాలి

సహకార సంస్థలు గ్రామవాసుల జీవితంలో అధిక ప్రాముఖ్యత వహించాలి సహకారసంస్థలు రైతులకు ఇతర అప్పులు తీర్చిపెట్టి, అప్పులిచ్చి విత్తనాలు, పరికరాలు మొదలైనవిచ్చి, పంటను కొని రైతుకు న్యాయోచితమైన వెలను ఇచ్చి, రైతుకు మిగిలిన కాలంలో ఇతర వృత్తులను అవలంబింపచేయాలి. కుటీరపరిశ్రమలను ప్రోత్సాహించవలెను. బహుకార్యనిమిత్త సంస్థలుగా మారవలెను. అట్లు మారుటకు ఈ సంస్థల ఆర్థిక వ్యవస్థ పూర్తిగా సంస్కరించ బడాలని రెండుకమిటీలూ నివేదించినవి.

గతంలో సహకారసంస్థలు రైతులకు ఇతర సాహుకార్లకంటె తక్కువ వడ్డీకి ఋణాలివ్వలేకపోయినవి సంస్థలే నూటికి 7,8 చొ॥ వడ్డీకి ఋణం తెచ్చుకుంటూ ఉండగా తక్కువవడ్డీకి ఋణాలు ఎట్లివ్వగలవు? దీనికి మూలహేతువు నిర్నిబంధ ఉత్తరవాదము. అందువల్లనే ఉత్తరవాదము విషయమై ఈ సమావేశం తీవ్రంగాఆలోచించవలెను ఇట్టి ఆర్థిక వ్యవస్థవల్లనే సహకారసంస్థలు కూలిపోవలసినది కాని ద్వితీయ ప్రపంచ సంగ్రామం అట్లుకాకుండ కాపాడినది

నూతన సహకార పరపతిసంఘాలు స్థాపించబడాలని గాడ్గిల్‌కమిటీ సలహా నిచ్చినది కాని ప్రస్తుత సంస్థల ఆర్థిక వ్యవస్థను సంస్కరించిన చాలునని రెండవ కమిటీ నివేదించినది ఏది ఎట్లయినప్పటికీ ఈ సంస్థలు బహుళ కార్యనిమిత్త సంస్థలుగా మారవలెను. ఇవి పంటి సాగుకు పెట్టుబడి పెట్టుటేగాక పంటఅమ్మకానికి మధ్యవర్తిగా ఉండాలి విత్తనాలు మొదలైన వానిని సప్లయి చెయ్యాలి పాలకొట్లుగా పనిచేయాలి రెండవకమిటీ సహకార సంస్థలు బ్రిటిషు ఇండియాలో సగం గ్రామాలలో నూటికి 30 వంతు గ్రామీణులకు ఉపకరించుట అనువుగా కార్యక్రమం సిద్ధపరచాలనిరి. ఇది 10 సంవత్సరములలోగా పెరవేరవలెను ప్రాథమిక సంస్థలో కనీసం 50 మంది సభ్యులుండవలెను. సంవత్సరానికి 21,600 కొత్త సంస్థలు స్థాపింపవలెను.

సహకారశాఖ 1919లో రాష్ట్రి ప్రభుత్వాల క్రిందకి వచ్చినది. మందు ముందు జరగబోవు రాజ్యాంగ సంస్కరణలలో రాష్ట్రిప్రభుత్వాలకు అధికంగా అధికారాలు రానున్నవి. ఇట్టి పరిస్థితిలో సహకార సంస్థల నిమిత్తం కేంద్ర ప్రభుత్వం చెయ్యగల ధనసహాయం బహు స్వల్పంగా, ఉంటుంది. కాని అభివృద్ధికి రాష్ట్రి ప్రభుత్వములే కృషిచేయవలెను.

వీని నన్నిటిని దృష్టిలో వుంచుకొని సహకార విధానం సంస్కరింప బడాలని డా॥ రాజేంద్రప్రసాద్ చెప్పిరి -

పాలకొల్లు

శ్రీ గోసుల సత్యనారాయణమూర్తి గారికి 2 నెలల కఠినశిక్ష రు. 100 జుల్మానా.

ప్రస్తుత్తము రత్నం అండ్ మూర్తి అను కంపెనీ పేరుతో నడుపబడుచున్న వ్యాపారసంస్థలో జాయింటుదారుడున్నూ, ఇదివరలో పురుషోత్తమ వారి ఉప్పు వ్యాపారం కొట్లో గుమాస్తాగా పనిచేసిన శ్రీ గోసుల సత్యనారాయణమూర్తి గారిపైన ఆరొంటుదగా పేరముక్కిందను శ్రీ పులపర్తి అప్పారావుగారు తెచ్చిన క్రిమినల్ కేసులో నర్సాపురం స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటువారు విచారించి కే॥ 408/I P. C ప్రకారము 30-4-1947 తేదీని ముద్దాయి అయిన శ్రీ గోసుల సత్య

క్రాస్, కార్కులు, డ్యురోమా ఎసెన్సులు, అలు- బాటిల్ కాప్‌స్యుల్స్, టేపర్ కార్కులు, మటిల్ కాక్ కార్కులు, క్లారిఫైయింగ్, స్టెరిలైజింగ్ పిల్టర్లు, ఎయిరేటెడ్ వాటర్ మాన్యుఫాక్చరర్లకు, బాటిలర్సుకు కావలసిన యితర పరికరాలూ, మెషినరి, ఇప్పుడున్న స్టాకులనుండి, రాబోవు కన్‌సైన్‌మెంట్లనుండి సప్లై చేయబడును.

LARSEN & TOUBRO LTD.

120, Armenian Street, Madras

ప్రపంచ ఖ్యాతిగాంచిన ఒరిజినల్ జర్మన్ మలేరియామందు తిరిగి వచ్చినది

ధర్మఔషధాలయములకు, ఆస్పత్రులకు ప్రత్యేకముగా తగ్గింపుధరలు

కెమిస్టులు డ్రగిస్టులకు:—

ఈ మందుయొక్క ఆసలు గుణానికి పేరొందిన ఇంటర్నేషనల్ లేబరేటరీవారిచే సర్టిఫై చేయబడింది

కొద్ది స్టాకుమాత్రమే వచ్చింది బహుశః ఆఖరు సప్లయి మీకు కావలసినంతవరకు యిపుడే తీసుకోండి ఈ మలేరియా మందును డాక్టర్లు తిరిగి శిఫారసు చేస్తున్నారు

వివరములకు

రూయా కెమికల్ ఇండస్ట్రీస్

బోక్సే చేంబర్సు జవేరిబజార్, బొంబాయి

Telegrams HAPPY Bombay Telephone, 22740

ఆర్యన్ ఎందువల్ల శ్రేష్ఠమైనది ?

అందుకు మూడు మంచి కారణాలున్నాయి. మీ పండ్ల సందులన్నిటిలోనికీ సరిగ దూరడానికి వీలయినట్లు విఖ్యాత దంత వైద్యురగు డాక్టర్ ఎ. ధర్గాల్కర్‌చే శాస్త్రీయంగా దీని యాకారము తయారు చేయబడింది. ఇందు కృత్రిమపు రోమములు గాక యుద్ధమునకు పూర్వమున్న మేలైన సహజరకపు విరుసు రోమములు వాడబడ్డాయి. ఈ విరుసు రోమపు కుచ్చులు చేటుబయిన ఆర్యన్ ఎడిసి పట్ట ద్వారా దృఢంగా అమర్చి ఐడుటచే ఊడకుండా వుంటాయి

ఆర్యన్ టూత్ బ్రష్

పలువిధపు కంటికింపైన రంగులలో

అన్ని బోర్డులూ దొరకును.

ఆర్యన్ బ్రష్ కంపెనీ లిమిటెడ్, దాదర్ బొంబాయి

ప్రత్యేక ఏజంట్లు, కలాపి స్టోర్సు, స్వదేశీ మార్కెట్. బొంబాయి 2

ADARTS 7 Telugu

శిశువుల చర్మాన్ని చల్లగాను, పగలకుండాను వుంచుతుంది.

బిడ్డలకు కూటికూర టాల్కంపౌడరు Cuticura Talcum Powder వాడండి—తోటి మైన చర్మానికి అదే మంచిది.

కూటికూర టాల్కం పౌడరు

CUTICURA TALCUM POWDER

మెసర్సు సిండియా స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్

వారి ఎస్. ఎస్. ఇంగిల్‌స్టన్, విశాఖపట్టాము నుండి రంగూనుకు 1947-వ సం॥ మే 28-వ తేదీ గాని ఆ ప్రాంతమునగాని బయలుదేరును. అందులో మొదటి తరగతి, రెండవ తరగతి, డెక్ ప్రయాణికులు ప్రయాణించవచ్చును.

ఇండియా ప్రభుత్వముగాని బర్మా ప్రభుత్వము గాని జారీచేసిన ఐడెంటిటీ సర్టిఫికెట్లు గాని, పర్మిట్లు కాని కలిగియుండి, రంగూనుకు వెళ్ళదలచిన ప్రయాణికు లెల్లరు, విశాఖపట్టాములోని ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రంట్సువారి యెదుట పరీక్షకు హాజరు కావలెను. బర్మా వెళ్ళుటకు వీరు అనుమతించినవారికి మాత్రమే టిక్కెట్లు యివ్వబడును.

ప్రయాణికులు, టీకాల సర్టిఫికెట్లు గూడ కలిగియుండవలెను.



ఉ. వి. సహకార సంఘాలు

ప్రస్తుతప్రభుత్వ విధానం

శ్రీ ప్రకాశంపంతులుగారి విమర్శ

గుంటూరు, మే 9 ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారు నిన్న నక్కడ జరిగిన బహిరంగసభలో ఉత్పత్తి వినియోగదార్ల సహకార సంఘాలను గురించి, రాజకీయ విషయాలను గురించీ ఉపన్యసించారు. స్థానికకాంగ్రెస్ వాయకులు పంతులుగారికి స్వాగత పత్రం సమర్పించారు.

ఆంధ్రరాష్ట్ర ఏనాది సంఘం తరపున, గుంటూరుజిల్లా ఏనాది సంఘం తరపున, నడింపల్లి నరసింహారావుగారు శ్రీ పంతులుగారికి అభినందన పత్రాలు సమర్పించారు. ఆ పత్రాలలో, శ్రీపంతులుగారు ప్రధానామాత్యులుగా ఉండి - క్రిమినల్ ట్రైబ్సు ఆక్టును రద్దుచేసినందుకు ధన్యవాదాలు అర్పించడమైనది

శ్రీ పంతులుగారు అభినందన పత్రాలకు కృతజ్ఞత చెల్లిస్తూ తాము, తోటి మానవులయిన ఏనాది సంఘమునకు చేయవలసిన విధ్యుక్తధర్మము నెరవేర్చామన్నారు సన్మానపత్రములు, పుష్పమాలలు అనవసరమని, ఏనాదుల అభిమానమే తమకు కావలసినదని చెప్పారు

తర్వాత శ్రీ పంతులుగారు గత ముప్పది సంవత్సరములనుండి ప్రజలే తమ శక్తియని, ప్రజలఆదరణ అభిమానంలేకున్న తాము ఒక క్షణంజీవించజాలమని అన్నారు తమకు ప్రధానపదవి పోయిందని ప్రజలు చింతించరాదని కోరారు "ఇప్పుడు కుట్రతో మంత్రులైనవారు చాలకాలము ఆ స్థానములలో వుండలేరు. ఇక వచ్చే ఎన్నికలలో వయస్సువచ్చిన ప్రతిపురుషునకు, స్త్రీకి ఓటుహక్కు వుంటుంది నేను కోరేదేమనగా రాబోయే 1948 జూనుకు ఆంధ్రప్రజలందరు ఒక నియమముమీద తయారుకావలెను నేను మరల గుంటూరుజిల్లాకువచ్చి, 5 రోజులు చేయవలసిన కార్యక్రమమును గూర్చి మీకు మనవిచేస్తాను. యువకులు, విద్యార్థులు ధైర్యముతో పనిచేయాలి. 'పిరికిపందలు మనదేశమునకు పనికిరారు' అన్నారు

ఉత్పత్తి వినియోగదార్ల సహకార సంఘముల విషయం మాట్లాడుచు, శ్రీ పంతులుగారు ఇలా అన్నారు

"క్రొత్త మంత్రివర్గం రాగానే, నామీదనున్న ఈర్ష్యతో ఈఉత్పత్తి వినియోగదార్ల సంఘంమీద పెద్దదెబ్బ తీశారు. ప్రజలకు చాల అపకారము చేశారు క్రొత్త మంత్రివర్గంవారు తాము చేయుపనులు తమకే తెలియకుండా ఉత్తరవులు జారీ చేయుచున్నారు. ఈ సహకార సంఘములకు 2½ కోట్ల షేరు ధనము కొద్దిమాసములలో ప్రజలనుండి వసూలు చేయకలిగాము ఈ సంఘాలను సక్రమముగా నేను నడిపించగలనని డా॥ రాజన్, (ఆహార మంత్రి)గారికి హామీ యిచ్చాను కాని వారు నామాటలు పెడచెవిని పెట్టారు. ప్రజలే ఈ మంత్రివర్గమునకు తగిన సమాధానము చెప్పాలి అందుకొరకు నేను ఈ నాలుగు జిల్లాల్లో పర్యటనంచేసి ఈ పేర్లు కొన్నవారికి తగిన హామీ, ఉత్సాహము యిచ్చుచున్నాను.

కాని మద్రాసు ప్రభుత్వంవారు ఈ సంఘాలను బొత్తిగా తీసివేయకుండ వేరే పనికి ఉపయోగించుచున్నారని విని సంతోషించుచున్నాను.

నేను అధికారంలో వున్నన్నాళ్లూ ఊరుకొన్న ఇంగ్లీషు ఉద్యోగి, యిప్పుడు, ఈ సంఘాలమీద దెబ్బ తీయుచున్నాడు. ఇదంతా ఈ క్రొత్త మంత్రివర్గ విధానము. అంతటితో సభ ముగిసింది.

తర్వాత శ్రీ ప్రకాశంగారు తమ స్వంతకారులో బెజవాడ వెళ్లారు.

బహిరంగసభకు పూర్వము శ్రీపంతులుగారు అనారోగ్యముగా నున్న శ్రీదేశభక్త కొండావెంకటప్పయ్యపంతులు, శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణపంతులుగార్లను కలుసుకొన్నారు.

శ్రీ పంతులుగారిరహదారి బంగాళాలో సహకార సంఘాల డైరెక్టర్లు, షేర్లు వేసినవారు కలుసుకొని అర్జీలు సమర్పించారు. యువకులు, విద్యార్థులు చాల విషయాలు చర్చించారు. స్వ. వి.

చిద్విలాసానందేంద్ర సరస్వతీస్వాములనిర్యాణం

ఛత్రపురం, మే 7 భగవద్గీతశర్మ, గీతాస్వామి అని ప్రఖ్యాతిబడిన శ్రీ చిద్విలాసానందేంద్ర సరస్వతీస్వాములవారు(పూర్వాశ్రమమున శ్రీ కోరంకి వెంకట్రామశర్మగారు) పరిణామ శూలవ్యాధివల్ల ఈ నెల 3వ తేదీన ఈ పురిలో నారాయణ స్మరణ చేస్తూ బ్రహ్మీభూతులైనారు. వీరి భౌతిక దేహమును దివాన్ బహద్దరు శ్రీ తాడేపల్లి వెంకటకృష్ణయ్యపంతులుగారి తోటలో సమాధి చేశారు. స్వామివారు ఆజన్మ బ్రహ్మచారులు చనిపోవుసరికి వీరివయస్సు 66 సం॥లు. పచ్చప్పాస్ కాలేజీలో పట్టభద్రులై కొంతకాలము రివిన్యూబోర్డులో గుమాస్తాగా పనిచేసి తదుపరి యుపాధ్యాయవృత్తిని స్వీకరించి కొంతకాలము ఆవనిగడ్డలో తర్వాత చాలా సంవత్సరములు బందరు హైస్కూలులో పనిచేశారు.

అనంతపురంజిల్లా ఆహారస్థితి

కలెక్టరుగారి హెచ్చరిక

పెనుకొండ, మే 9 నిన్నను అనంతపురంజిల్లా ఆహారసంఘ సమావేశము కలెక్టరు ఆర్ గెలబీ అధ్యక్షతను జరిగింది. కలెక్టరుగారు జిల్లా ఆహారస్థితినిగురించి మాట్లాడుచూ జిల్లాలోని ధాన్యము జిల్లా అంతటికి 2 మాసములకు మించి చాలదనీ ఇతర దేశములనుండి, రాష్ట్రములనుండి ఇంతలోవచ్చు అవకాశములు లేవనీ జిల్లాలో ధాన్యసేకరణము, తృప్తికరముగా లేదనీ చెప్పారు ధాన్యసేకరణ అనుకొన్నదానికంటె చాల తక్కువగా జరుగుతున్నదని తెల్పుచూ, విలేజి, తాలూకా, కమిటీలు, ధాన్యసేకరణకు సహాయము చేయునియెడల, జిల్లా చాల అవస్థలపాలు అవుతుందన్నారు. ఆహార సంఘసభ్యులు ధాన్యసేకరణ విధానములో అధికారులకు తోడ్పడవలెనని హెచ్చరించారు

జిల్లాలో బొరుగులుఅమ్మి జీవనము చేయువారికి, వడ్లు యివ్వలేకా? కూడదా అను విషయముపై తీవ్రచర్చ జరిగినపిదప, మెజారిటీ అభిప్రాయముపై, వడ్లుయిచ్చుటకు తీర్మానించారు.

ప్రభుత్వం రాగులు, కొర్రలు, జొన్నలు, ధరలు, పెంచవలెనని, కోరుచూ తీర్మానించారు (స్వ వి)

గ్రామాభ్యుదయ పాఠశాల ప్రారంభము

అనంతపురం, మే 10 గ్రామాభ్యుదయ కార్యములు పల్లెలలో ప్రచారముచేయుటకు యువకులను తయారుచేయు ఉద్దేశముతో నే డిచట ఒక పాఠశాల ప్రారంభింపబడెను. సుమారు 40 మంది శిక్షణ బడయుటకువచ్చిరి వివిధవిషయములయందు ఒకనెలరోజులు వారికి శిక్షణ ఇస్తారు

అభివృద్ధిశాఖ ఉద్యోగి

పాఠశాల ఉద్దేశములను వివరించుచు ప్రభుత్వశాఖలయొక్క ఉపయోగములను ప్రజలు పూర్తిగా గ్రహింపలేకున్నారనీ, ఆ విషయము ప్రజలకు తెలియచేసి,వారిని ఆరోగ్యవంతులుగ నొనర్చి గ్రామాభ్యుదయమునకు తోడ్పడుట తమ ఉద్దేశమని తెలిపారు

ఒక నెలరోజులు శిక్షణబడనినంతమాత్రమున తాము ఇతరులకంటె అధికులని అహంభావపడక తమ జీవితమంతయు తాము విషయములను గ్రహించి ప్రజానీకమునకు ప్రబోధించి వారికి సర్వవిధముల సహకరించుచుండవలెనని, పాఠశాలను ప్రారంభించిన జిల్లాకలెక్టరు విద్యార్థుల నుద్బోధించారు సభకు అధ్యక్షతవహించిన శ్రీ. పి యస్. గౌడుగారు ప్రసంగించుచు గ్రామాభ్యుదయమే దేశాభ్యుదయమునకు పునాదిఅనీ, ఎంత ప్రయత్నించినా ఈ దేశములో పల్లెలు ఉండితీరవలసినవేగాని పరిశ్రమ కేంద్రములు కొనాలవలనీ పల్లెలలోని ప్రజలు ఎక్కువ కోరికలులేక ఉన్నదానితో తృప్తిచెందుదురనీ, వారికి ఆరోగ్యసూత్రములు, పరిశుభ్రత, లోకజ్ఞానము ఇత్యాది విషయములు ప్రబోధించి ప్రభుత్వము తలపెట్టిన ఈ సత్కార్యములందు అందరూ తోడ్పడవలెనని అన్నారు

మునిసిపల్ హైస్కూలు ఉపాధ్యాయులకుగాను నూలువడుకు శిక్షణాకేంద్ర మేర్పాటుచేయబడినది చాలమంది ఉపాధ్యాయులు అందులో శిక్షణబడయుచున్నారు (స్వ వి)

దక్షిణాఫ్రికా సమస్య

సంయుక్తరాజ్యసభకు పరీక్షాసమస్య

బొంబాయి, మే 10 ఇటీవల ఢిల్లీలో జరిగిన ఆసియా ఖండరాజ్యాలసభకు దక్షిణాఫ్రికానుంచి వచ్చిన భారతీయ ప్రతినిధులలో నొకరగు డా॥ దాదూగారు యిలా అన్నారు –

దక్షిణాఫ్రికాలోని భారతీయుల సమస్య నుగూర్చి సంయుక్తరాజ్య సభకు నివేదింపబడెను. ఇది సంయుక్తరాజ్యసభకు పరీక్షా సమస్య సంయుక్తరాజ్య సభవారు చేసెడి నిర్ణయము, దక్షిణాఫ్రికా ప్రభుత్వమునకు ప్రతికూలంగా ఉండేటట్లయితే మరొక మహాసంగ్రామం సంభవిస్తుంది. బొంబాయిలోని విద్యార్థి సంఘములవారు దాదూగారి గౌరవార్థము సభచేసిరి. ఆ సభలో దాదూగారు ఉపన్యసిస్తూ పైరీతిగా చెప్పిరి

సంస్థానాధీశ్వరులకు శ్రీ శంకరరావుదేవు హెచ్చరిక

బీరార్ ప్రజలకు అభయప్రదానము

బొంబాయి, మే 10 'భారతదేశమును విభజించేయెడల పంజాబు బెంగాలులను విభజింపవలెనని ఆఖరువరకు కాంగ్రెసు పట్టుబట్టును' అని నేటి సాయంకాలము దాదరులో ఉపన్యసించుచు కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావు దేవుగారు ప్రకటించిరి తమయిష్టమునకు వ్యతిరేకముగా యూనియను కేంద్రములో చేరవలెనని కాంగ్రెస్ కోరుట లేదని కాంగ్రెస్‌వారు స్పష్టము చేసియుండిరని చెప్పుచు యిట్టులే ముస్లిమ్ మెజారిటీ ప్రాంతములయందలి మైనారిటీలను పాకిస్థానములో చేరవలెనని లీగు బలవంతము చయరాదనిరి.

సంస్థానాధీశులవిషయమై ప్రస్తావించుచు, కాంగ్రెసు నరేంద్రులకు ప్రతికూలమైనసంస్థకాదని, స్వతంత్ర భారతములో నరేంద్రులకు స్థానము కలదని, వారు అలంకారప్రాయులగు రాజులుగా మండవలెనని తమ శ్రేయమునకుగాను భారత యూనియనులో చేరవలెనని చెప్పిరి. కొంతమంది సంస్థానాధీశ్వరులు యూనియనులో చేరకుండుటకు నిశ్చయించి, ఆ సంస్థానముల ప్రజలు యూనియనులో చేరగోరేయెడల కాంగ్రెసు ప్రజలను బలపరుచునని నిరి.

మహారాష్ట్ర ఏకీకరణము విషయమై ప్రస్తావించుచు, కాంగ్రెస్‌భాషా ప్రయుక్తరాష్ట్ర సిద్ధాంతము నంగీకరించెననిరి ఐక్య మహారాష్ట్ర స్థాపనమునకై చేయదగిన కృషియంతయు చేసెదరనిరి. భాషా ప్రయుక్తరాష్ట్ర నిర్మాణము విషయమై కాంగ్రెస్ ఆశ్రద్ధచేసెనను ఆక్షేపణను శ్రీ శంకరరావుదేవుగారు నిరసించిరి. ఈ సందర్భమున ఆయన బీరారువిషయమై ప్రస్తావించుచు బీరార్ ప్రతినిధులు రాజ్యాంగ పరిషత్తులో యెప్పుడు స్థానములను స్వీకరించిరో అప్పుడే బీరార్ సమస్య పరిష్కారమయ్యెననిరి. బీరారు భారత యూనియనులో భాగమని స్పష్టము చేయబడెను కనుక అది మహారాష్ట్రములో అంతర్భాగముగా చేరవచ్చును బీరారును తన రాజ్యములో కలుపుకొనుటకు నిజామ్ చేయు ప్రయత్నములు ప్రతిఘటింపబడును. బ్రిటిషువారి బలవంతమును నిజామ్ బలవంతమును ప్రతిఘటించుటకు ప్రజలుచేయు కృషిని కాంగ్రెస్ సమర్థించును' అని దేవుగారనిరి దేశమునందలి మత సంక్షోభమును వారించుటకు తాత్కాలిక ప్రభుత్వమునకు అధికారములేదని చెప్పుచు తాత్కాలిక ప్రభుత్వమునకు వెంటనే యింకా యెక్కువ అధికారములివ్వవలెనని, బ్రిటిషువారు వెంటనే వెళ్లిపోవలెనని ఆయనచెప్పెను

రాజకీయ స్వాతంత్ర్యము చేకూరిన తరువాత కాంగ్రెస్‌రద్దయిపోవునను మాటలు యెంతమాత్రము సత్యముకావని ఆయన చెప్పుచు రాజకీయస్వాతంత్ర్యము లభించినను ఆర్థిక స్వాతంత్ర్యము లభింపవలసియున్నదనీ, కాంగ్రెస్ చేయవలసినపని యింకావున్నది గనుక అది రద్దయిపోవుట అసంభవమని చెప్పెను.

ఉత్పత్తి హెచ్చినపుడే పనివారిస్థితి బాగుపడునని దేవుగారు చెప్పుచు ఈకష్ట సమయములో ధైర్యము, ఐక్యము అత్యవసరమని హెచ్చరించిరి. అ. ప్రె

ద॥ నల్లజాతులకు ప్రత్యేకకార్మిక సంఘములు

దక్షిణాఫ్రికాప్రధాని సంకల్పించినకొత్తచట్టం

కేప్‌టౌన్, మే 10 దక్షిణాఫ్రికాలోని నల్లజాతులవారి కార్మిక సంఘములు ప్రత్యేకంగా ఉండవలెనని నిబంధించుటకు ఒక చట్టము దక్షిణాఫ్రికా పార్లమెంటుయొక్క ప్రస్తుత సమావేశములో ప్రతిపాదింపబడునని నేడు దక్షిణాఫ్రికా ప్రధాన మంత్రియైన స్మట్సుసేనాని ప్రకటించెను

ప్రస్తుతము 100 ఆఫ్రికనులు ట్రేడ్ యూనియన్లు ప్రభుత్వము వారిచే సక్రమ సంఘములుగా పరిగణింపబడకుండా ఉన్నవి కాని ఆ సంఘములు ప్రభుత్వమువారిచే పరిగణింపబడవలెనని ఆందోళన చేయుచున్నవి. ఈ క్రొత్త చట్టము గనులలోని పనివాండ్ల విషయములో వర్తింపదని స్మట్సు సేనాని చెప్పెను ఎందువల్లనగా గనుల పనివాండ్లలో చాలామంది దక్షిణాఫ్రికా యూనియనులోని వారుగాక బయటి ప్రాంతాలనుండి వచ్చినవారే అని స్మట్సు సేనాని చెప్పెను.

డెంటానిక్

విమనివారకమగు పండ్లపొడి

నిత్యవాడుకకు శ్రేష్ఠమయినది.

పండ్లను మెరుగుపరచును, చిగుళ్లకు బలమొసగును, నోటినిశుభ్రపరచును, నోరు మంచి వాసనగా నుండును.

BENGAL CHEMICAL

Calcutta Bombay

ఏజంట్లు: ఎ. దేశాయి గొండర్ అండ్ కో. 14 బందరువీధి మద్రాసు

ఇండియన్ బ్యాంక్ లి.

– ఈ బ్యాంకుయొక్క హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను ఇపుడు సీజన్ డిపాజిట్లు రు 10,000/-లు అంతకు పైమొత్తములకు, మూడు మొదలు నాలుగు నెలలవరకు యీ దిగువ వడ్డీ చేటుకు తీసికొనబడును.

3 నెలలకు సాలుకు 2¼%

4 నెలలకు ,, 2½%

అటువంటి డిపాజిట్లు 1947 సెప్టెంబరు 30 వ తేదీ తరువాత నిలవవుండ నీయబడవు.

ఎన్. గోపాల అయ్యర్,

సెక్రటరి, మద్రాసు.

IBN/102

ఉబ్బసము

"చిత్రకోట్ ఆస్థమా రిలీవింగ్ బూటీ." ఉబ్బసమును ఒక్క హోలాదతో తడుపుట 3-6-47 తారీఖు నాడు తిమళోవలెను కాబట్టి ఇంగ్లీషులో వ్రాయుడు.

Manager MAHATMA NAGA BABA, Ayurved Ashram, P. O. CHITRAKOT.

సన్‌షైన్‌గ్లాక్సో

బిడ్డలను బొద్దుగా పెంచును

ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు:

హెచ్. కే ఫౌస్టర్ అండ్ కో., లిమిటెడ్.

బొంబాయి, కలకత్తా, మద్రాసు, లాహోరు.

శిశురక్షణవిధులు గురించిన పుస్తకము 4 అణాల స్టాంపులు వంపబడును పేరు, అడ్రసు విడి అక్షరములతో దిగువనోటికి వ్రాయుడు హెచ్ కే ఫౌస్టర్ అండ్ కో లిమిటెడ్ పోస్టుబాక్సు నెం 202 బొంబాయి

IODISAL అయోడిసాల్

(రక్తశుద్ధి ఔషధం)

రక్తశుద్ధిచేస్తుంది. విరేచన పాధనగా పనిచేసి, నరాలను సక్రమస్థితిలో వుంచుతుంది గనేరియా, కీళ్లవాతం, తుంటినొప్పి, తామర, కురుపులు, చిడుము మున్నగువాటిమూలంగా కలుగు చర్మవ్యాధులను నివారిస్తుంది

వెలాసీసా ఒకటికి రు. 3/-

ఎల్లచోట్ల లభిస్తుంది

తయారుదారులు

THE SOUTH INDIAN MFG., CO., MADURA

ఏజంట్లు: రాజా డ్రగ్ స్టోర్సు వైదియపురాయన్ వీధి. మద్రాసు 3

సీతారామ అమరర్ స్టోర్సు, బెజవాడ, ఎక్కిండ్రాదాసు, శ్రీరంగం మదుర

గిరిజా మెడికల్ స్టోర్సు, పొన్నూరు పేట.



ఎ. వి. నిలయంవారి "లుకోరియా క్యూర్"

స్త్రీ గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులను నివారించి ఆరోగ్య వికాసములగును, సంతానవతులగును చేయుటలో సాటిలేని విశ్వాసధనము.
90 మాత్రల ప్యాకెట్టు రు. 2-8-0. — ప్యాకింగ్ పోస్టేజి అదనం.

ఆయుర్వేద వైద్య నిలయం,

కామాక్షాయమంపేట, — మచిలీపట్నం.
ధన్వంతరి మెడికల్‌స్టోర్సు — రాజమండ్రి.
శివరాం & సన్సు — మచిలీపట్నం
అన్ని ముఖ్యమైన పట్టణములలో దొరుకును.

విజయమైన గారడి అద్దము

స్త్రీయైనా పరిపురుషుడైనాసరే, యీ అద్దమునుండి మీరు కోరినదానిని తెలిసికొనవచ్చును. పోయినసొత్తు, దాచియున్నధనము, ఆరోగ్యము నుండి కోలుకొనుట, మీ భవిష్యత్తు, దుష్టనక్షత్ర పీడనము నుండి రక్షణ, మీ యుద్యోగం, నౌకరీ, వరితో వ్యవహారములు మున్నగు దానిలో విజయము, యీ అద్దము నుండి గ్రహింపవచ్చును. మృతులైన మిత్రులను, బంధువులను చూడవచ్చును. మాట్లాడవచ్చును. మీకు ఎంత దూరస్థులైనా సరే-ఎఱుగకపోయినా సరే- మీ ప్రియులను చూడవచ్చును. ఇంద్రజాలశాస్త్రానుగుణముగ ఈ అద్దము తయారుచేయబడినది. ఇది పని చేయునో, దెబ్బు వాపసు చేయబడును. వెల రూ 3 ప్రత్యేకము రూ 5. తపాలాఖర్చులు ప్రత్యేకము కాబులు యింగ్లీషులో మాత్రమే. 2 B (2-46)

IMPERIAL CHAMBER OF SCIENCE.
(A P. M) P B 61, LAHORE.

రాజ్యాంగపరిషత్తు

గుజ్రాట్ కథియవాడ్ సంస్థానాలు చేరగలవు

సర్దార్ పటేలుకు జామ్ సాహెబ్ హామీ

న్యూఢిల్లీ, మే 11 గుజరాట్, కథియవాడ్, సంస్థానాలు అచిర కాలంలోనే రాజ్యాంగ పరిషత్తులో ప్రవేశిస్తవి. ఈ సందర్భంలో నవానగర్ జామ్‌సాహెబు గారు నేడు సర్దార్ వల్లభాయ్ పటేల్‌తో కావించిన సమాలోచనలకు చాలా ప్రాధాన్యం ఇవ్వబడుతోంది. నవానగర్ జామ్ సాహెబ్ గారు బొంబాయి నుంచి ఇవాళ ఇక్కడికి విమానంలో వచ్చారు. విల్లింగ్‌డన్, విమానాశ్రయము నుంచి జామ్ సాహెబ్ సరాసరి సర్దార్ పటేలుగారి నివాసానికి వెళ్లి అక్కడనే ఆయనతో కలిసి భోజనంచేశాడు. జామ్ సాహెబుకు సర్దార్ పటేలుకు మూడు గంటలకు పైగా సంభాషణలు జరిగినై. రాజకీయ పరిస్థితి ఉత్తరోత్తరా ఏవిధంగా పరిణమించినప్పటికీ, తానూ తనతోటి సంస్థానాధిపతులు రాజ్యాంగ పరిషత్తులో అచిరకాలంలోనే ప్రవేశిస్తామని, జామ్ సాహెబ్ గారు సర్దార్ పటేలుకు అసందిగ్ధంగా వాగ్దానం చేశాడని తెలియవచ్చింది. కాన్పెడరేషనులో చేరడానికి నిర్ణయించిన సంస్థానాలన్నీ, పరిస్థితులు సానుకూలమైన వెంటనే రాజ్యాంగ పరిషత్తులోకి ప్రవేశించగలవని ఆశిస్తున్నానని జామ్ సాహెబ్ నేడొక ఇంటర్వ్యూలో వెల్లడించాడు. తన లండను యాత్రనుగురించి ప్రస్తావిస్తూ, రాజకీయ వ్యవహారాలమీదనే తాను అక్కడికి వెళ్తున్నానని తన ప్రయాణ సందర్భంలో బయలుదేరిన వదంతులు పట్టి అభూత కల్పనలని అన్నాడు. భారతదేశ భవిష్యత్తును నిర్ణయించవలసింది భారత ప్రజలేనని, దీనిలో అన్యుల ప్రమేయం సహించరాదని, 1920 నుంచే తాను అభిప్రాయపడుతూవచ్చినట్టు జామ్‌సాహెబ్ చెప్పాడు తన సంస్థానంలో మోటారు కారు ఫాక్టరీ ఒకటి, ఇంకా వీలైతే విమానాల ఫాక్టరీకూడా ఒకటీ, స్థాపించాలని తాను కోరుతున్నాననీ, మోటారు కారు ఫాక్టరీ కొరకేనే ఉద్దేశ్యంతోనే తాను లండన్ వెళ్లాననీ, ఆయన అన్నాడు లండన్‌లో ఉండగా తాను కెండాల్ మోటార్ కార్ ఫాక్టరీకి చేరం చేశాననీ, కాని బ్రిటన్లోకూడా సప్లయిపరిస్థితి సరిగా లేనందున ప్రయత్నం చివరికి విఫలమైపోయిందనీ, అయితే ఇతరత్రా తానిప్పుడు సాగిస్తున్న చేరాలు ఫైసలాఅయి, త్వరలోనే తన కోరిక ఈడేరగలదని ఆశిస్తున్నాననీ జామ్‌సాహెబ్ గారు అన్నారు. టోరీ నాయకులతో చేరిపోయి దేశపురోగమనాన్ని నిరోధించడానికి తాను ప్రయత్నాలు చేస్తున్నట్లు ఇటీవల పుట్టిన వదంతులు శుద్ధఅబద్ధమనీ, తాను లండన్లో ఉండగా చర్చిల్నుగాని, మరే టోరీనాయకుణ్ణిగాని కలుసుకోలేదనీ, భోపాలునవాబు నుంచి తాను ఒక సందేశం తీసుకొని వెళ్తున్నట్లు పడ్డ వార్తకూడా తప్పేననీ, అసలు తాను లండన్ వెళ్తున్న సంగతే భోపాలునవాబుకు తెలియదనీ, జామ్ సాహెబ్ చెప్పాడు

కాన్ఫెడరేషన్‌లో చేరుతున్న రాజపుటానా, మధ్యభారత, కథియవాడ్, గుజ్రాట్ సంస్థానాలు 38 కలిసి పరివర్తుర మొత్తంమీద 8 మందినో లేక 9 మందినో ప్రతినిధులను పంపగలవనీ, సంస్థానాల రాయబార సంఘానికీ, రాజ్యాంగ పరిషత్తు రాయబార సంఘానికీ జరిగిన ఒడంబడిక ప్రకారం, సంస్థానాధిపతులకు సంస్థాన ప్రజలకు సౌకర్యంగా సీట్లు పంపకం చేయబడతవనీ, జామ్‌సాహెబ్ గారు చెప్పారు

రాజ్యాంగ నిర్మాణంలో ప్రతిదేశభక్తుడు పాల్గొనవలెను

డా॥ రాజేంద్రప్రసాదు ఉద్బోధ

బెంగుళూరు, మే 10 డా॥ రాజేంద్రప్రసాదుగారు యిద్దుట బహిరంగ సభలో ఉపన్యసించుచు 1948 సం॥ము జూన్ లోపుగా అధికారమును భారతీయులకు హస్తగతము చేసెదమని బ్రిటిషువారు గావించిన ప్రకటన భారతదేశమునకు మహత్తరమైన అవకాశము కొసంగునదని, అది భారతీయులపై గొప్ప బాధ్యత మోపుచున్నదని చెప్పిరి. ఇప్పుడు జరుగకలసినది రాజ్యాంగ నిర్మాణమని, ఇందుకు రాజ్యాంగ పరిషత్తు పూనుకున్నదని, ఈ మహత్తరమైన కార్యములో ప్రతి దేశభక్తుడు తోడ్పడవలెనని, సంస్థానములతో సహా దేశమంతటికి అంగీకారమగు రాజ్యాంగ విధానము నిర్మింపబడవలెనని ఆయన చెప్పెను.

ఒక గొప్ప సంఘటన జరిగినప్పుడు కష్టములు, సంక్షోభము జరుగుచుండునని డా॥ రాజేంద్రప్రసాదుగారు చెప్పుచు యిందువల్ల ప్రజలు ఆశ్చర్యపడరాదని యిప్పుడు దగ్గరకు వచ్చుచున్న లక్ష్యము పై దృష్టి నిలుపవలెననిరి. భారతదేశము ఏకము, అఖండముగా నుండవలెనని కాంగ్రెసు వాంఛించుచున్నదని డాక్టరు ప్రసాదుగారు ఉద్ఘాటించుచు భిన్నాభిప్రాయులై యున్నవారిని కాంగ్రెసు బలవంతపెట్ట గోరుటలేదని ఈనాడు యెంత గొప్ప పొరబాటు జరుగుచున్నదో ముందుతరములవారు గ్రహింతురనిరి. బెంగాలు పంజాబుల విభజనమును కాంగ్రెసు కోరుచున్నదని తలచుట పొరబాటని చెప్పుచు భారతదేశమును విభజించేయెడల ఈ రాష్ట్రములను గూడా విభజింపవలెనని కాంగ్రెసు కోరుచున్నదనిరి. దేశమునందలి యితరభాగములు యిట్టి విభజనను కోరలేదనికి ఇదివరకే రాజ్యాంగపరిషత్తు కార్యకలాపములను ప్రారంభించెననీ, కొన్ని సంస్థానములవారు దానిలో చేరిరనీ, రాబోవు సమావేశములో యింకా కొందరు చేరనున్నారని ఆయన చెప్పుచు, లీగు చేరకపోవుటవల్ల ఒంటియైపోయినదని, రాజ్యాంగపరిషత్తు తయారుచేయురాజ్యాంగము ఒక్క ముస్లిములీగువారి అభిప్రాయము తప్ప తక్కిన వారందరి అభిప్రాయమును ప్రతిఫలింప జేయుననిరి.

రాజకీయ ప్రయోజనములకై దౌర్జన్యమునకు గడంగరాదని కోరుచు, గాంధిజీన్నాలు సమష్టిగా చేసిన ప్రకటన విషయమై ప్రస్తావించుచు, మహాత్ముని అహింసా సిద్ధాంతము అత్యంత ప్రయోజనకారియయ్యెననీ, జయప్రదమయ్యెననీ, దౌర్జన్యమునకు గడంగకుండా ప్రజలు

ఈ 13 మాసములలో విభేదములను తొలగించుకొనవలెను

శ్రీ సి. రాజగోపాలాచారిగారి ఉద్బోధ

మధుర, మే 11 50 లేలుమంది సమావేశమై యున్న బ్రహ్మాండమైన సభలో నేడు శ్రీ సి రాజగోపాలాచారిగారు ఉపన్యసించుచు భారతీయులు తమ విభేదములను తొలగించుకొనవలెనని, తమలో దాము కలహించుకొనుట మానవలెనని ఉద్బోధించిరి. నిన్న తిరుచురాపల్లి నుండి ఆచారిగారితో వచ్చిన తమిళనాడు కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ కామరాజ నాడార్ గారు, మంత్రి భక్తవత్సలంగారు సభకు రాలేదు

1948 జనవరిలో బ్రిటిషువారు భారతదేశము నుండి వెళ్లిపోవుటవల్ల మనము గొప్ప బాధ్యతలు నిర్వహింపవలసియుండునని ఆయన చెప్పుచు, ఈ బాధ్యతలను సంపూర్ణముగా నిర్వర్తింపసంసిద్ధులమగుటకు గాను ఈ 13 మాసములలో మనము మన విభేదములను తొలగించుకొనవలెనని, ఆంతరంగిక కలహములను అంతము చేయవలెనని ఉద్బోధించిరి ఇందుకు బ్రహ్మాండమైన ప్రయత్నమవసరమని చెప్పుచు తాము చేయుచున్న ప్రయత్నములు జయప్రదమగుగాకయని తమిళనాడు ప్రజలు భగవంతుని ప్రార్థింపవలెనని కోరిరి. ఇట్లు కానిచో దేశములో ఘోర అంతర్యుద్ధము జరుగవచ్చునని రి. తమిళనాడులో మతవైషమ్యములు లేనందుకు ఆయన సంతోషము వెలిబుచ్చి యితర ప్రదేశములలోనేమి జరిగినను తమిళనాడు శాంతముగా నుండునని ఆశించిరి. భారత స్టర్లింగ్ నిల్వల విషయమై బ్రిటిష్ వారు అవలంబించుచున్న వైఖరిని ఆచారిగారు తీవ్రముగా విమర్శించిరి. బ్రిటిషువారి వైఖరి బండిలాగ నిరాకరించు ఎద్దువలెనున్నదని, బ్రిటిషువారివైఖరికి మనము ఆగ్రహం చెందరాదని ఏదో విధంగా ఎద్దు బండిని లాగునట్లు చేయవలెనని, దానిని గాయపరచుట లేదా చంపుట కూడదని చెప్పిరి.

హరిజనులకు దేవాలయ ప్రవేశమొసంగినందుకు తమిళనాడు ప్రజలను ఆచారిగారు అభినందించిరి. హరిజనులకు దేవాలయప్రవేశ మొసంగినంత మాత్రము చేత వారి ఆర్థికస్థితి బాగుపడదని కొందరు గావించిన విమర్శలకు సమాధానమొసంగుచు, బీదతనము అందరికీ సమానమైనవి, అందరు కష్టపడి పని చేసి దేశ సౌభాగ్యమును హెచ్చించినయెడల బీదతనము అదృశ్యమగునని రి. హిందూ మతమునందలి ఈ కలంకమిప్పుడు తొలగినది గనుక అందరికి సమానహక్కు లివ్వలేదని భారతీయులపై నేరమారోపించు వారెవ్వరునుండరనిరి.

కష్టపడి పని చేయవలెనని, ఉత్పత్తి హెచ్చింపవలెనని, పరస్పరద్వేషములు మానవలెనని ఐక్యతపై దృష్టి నిలుపవలెనని ఆచారిగారు తమిళనాడుకు సలహా నొసంగిరి.

అధ్యక్షుడగు శ్రీ వైద్యనాథయ్యరు గారు ఉపన్యసించుచు, మధుర సర్వదా ఆచారిగారి అడుగుజాడలలో నడుచునని, తమిళనాడుకు మార్గదర్శకులుగానుండునని హామీ యిచ్చిరి. అ. ప్రె.

సంస్థానాల సహకార ప్రత్యేక సంఘం.

మదరాసు, మే 12 నేడు ఉదయం భారత సంస్థానాల సహకార ప్రతినిధులు 18 మంది 'మోహన్ విలాసు' నందు సమావేశమయి అఖిలభారత సంస్థానముల సహకార సంఘం ఒకటి యేర్పాటు చేసిరి. బి. జె. పటేలుగారు (బరోడా) గౌరవ కార్యదర్శిగ ఎన్నుకోబడిరి కార్యాలయము బరోడాలో నుండును.

స్వాతంత్ర్యము చూరగొని ఉదాహరణ ప్రపంచంలో మరేదియు లేదని ఆటంబాంబు విధ్వంసకశక్తి తగినజవాబు అహింసయేయని, భారతదేశ మిట్టిజవాబు నివ్వవలెనని డా॥ రాజేంద్రప్రసాదుగారు చెప్పిరి భారత దేశములో సంఘటనలు త్వరితగతిని జరుగుచుండుటచేత నిర్ణయములుగూడ త్వరితగతిని జరుగవలసియున్నదని, కాంగ్రెసు అధ్యక్షుడు, పండిట్ నెహ్రూ వర్కింగ్ కమిటీని ఆలోచింపకుండా నిర్ణయములు చేయవలసిన అవసరము కలగవచ్చునని చెప్పిరి. ప్రజలు ఆతురత చెందకుండా నియోజిత కృత్యములను నిర్వర్తింపవలెననిరి. ప్రజాప్రతినిధి పరిషత్తు యొడల తమ వైఖరివిషయమై మైసూరు సంస్థానము విస్పష్టమైన నిర్ణయముగావించుట ముఖ్యమనిరి మైసూరసంస్థానమునకు ఒక రాజ్యాంగ విధానమును తయారు చేయవలసిన ఆవశ్యకతనుగూర్చి, మైసూరులో బాధ్యతాయుత ప్రభుత్వమును నెలకొల్పవలసిన ఆవశ్యకతనుగూర్చి డాక్టరు రాజేంద్రప్రసాదుగారు ప్రస్తావించిరి.

(అ. ప్రె)

రైతులవద్దనుండి ధాన్యసేకరణ

సప్లై, రెవిన్యూ ఉద్యోగులఅధికారాలు

చెన్నపురి, మే 12 మద్రాసు ప్రభుత్వపు సివిల్ సప్లైశాఖ డిప్యూటీ కమీషనరు (ఉత్తరజిల్లాలు) ఈ క్రింది విధంగా ప్రకటించుచున్నారు:

ధాన్యసేకరణ విషయంలో మద్రాసు ప్రభుత్వపు సివిల్ సప్లై, రెవిన్యూ శాఖల ఉద్యోగులు తమ అధికారాలను అతిక్రమించి వర్తిస్తున్నారనే ఉద్దేశంతో ఆ ఉద్యోగులపై సర్కారుజిల్లాలలోని కొందరు రైతులు వాజ్యములు తేనున్నారని తెలియుచున్నది. పై అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అధికారాలు ప్రజల సమాచారం నిమిత్తం ఈ క్రింద వివరించబడినవి.

ఉద్యోగులు తమ అధికారములను ప్రయోగించ నవసరం కలిగించక వారితో సర్వ విధము లారైతులు సహకరించాలని ప్రభుత్వం కోరుతున్నది.

సర్కారుజిల్లాలలోని తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాలకలిసి ఆరున్నర లక్షలటన్నుల ధాన్యమును కావేరి డెల్టాజిల్లాలు మూడున్నరలక్షలటన్నులను రాష్ట్రంలోని ఇతర జిల్లాల ఉపయోగం నిమిత్తం సప్లైచేయవలసి ఉన్నదని ఇటీవల సివిల్ సప్లై శాఖ కమీషనరు తమరేడియో ప్రసంగములో తెలిపినారు అందువల్ల ఉత్పత్తిదారుల బాధ్యత స్పష్టమవుతున్నది. వారు ఉద్యోగులతో సహకరించవలసియున్నది. గాని వారిని వ్యాజ్యములతో బాధించరాదు.

సివిల్ సప్లయి, రెవిన్యూ ఉద్యోగుల అధికారములు ఈ క్రింద వివరించబడినవి

రైతులకు కావలసినది పోగా ఎంత మిగులునో జిల్లా కలెక్టరుగాని వారివల్ల అధికారమును పొందిన ఉద్యోగులుగాని నిర్ణయించెదరు. అట్లు నిర్ణయించుటలో రైతులకు ఈ క్రిందివి విడువబడవలసినవిగా పరిగణింపబడును.

1. రైతుకు, రైతుకుటుంబానికి కావలసిన ఆహారం.
2 ధాన్యరూపేణా చెల్లించవలసిన శిస్తులు, అప్పులు.
3. తన క్రింది రైతుకు పొగునిమిత్తం ఖర్చుల పరంగా పెట్టుబడి పెట్టవలసినది (అడ్వాన్సు)
4 పొగునిమిత్తం విత్తనాలకు, కూలీలకు ఇవ్వవలసిన కూలీకి ఇవ్వవలసినది
5 రివాజుగాఇచ్చుచున్న మామూళ్ళు. పోగా మిగిలినది ఒకసారి నిర్ణయం కాగా ఉద్యోగులు తిరిగి మార్పుచేయనవచ్చును.

అట్లుపోగా మిగిలినది నిర్ణయమైన తరువాత దానిని ఎప్పుడు ఉద్యోగుల పరం చేయవలెనో తేదీని నిర్ణయించి ఉద్యోగులు రైతులకు నోటీసు ద్వారా తెలియచేయుదురు. అవసరమునుబట్టి, ఉద్యోగులు అట్టి తేదీని నిర్ణయించకముందే "ఇంత ధాన్యమును సప్లయి చేయవలెను" అని ఉత్తరువుచేయుచూ రైతులకు నోటీసు ద్వారా తెలియచేయుదురు.

ధాన్యపు గాదులను తనిఖీ చేయుటకు గాని సోదాచేయుటకుగాని వళపరుచుకొనుటకుగాని ముందుగా ఉద్యోగులు పై నోటీసులను పంపించవలసియున్నారు నోటీసుల తరువాతనే పైచర్యలను తీసుకొనుటకు ఉద్యోగులకు అధికారము కలుగుతుంది.

నోటీసు ఇవ్వబడిన తర్వాత, నిర్ణీతమైన తేదీని, రైతు ధాన్యమును ఉద్యోగులవశం చెయ్యనిపక్షంలో రైతువద్ద మిగిలగలదని నిర్ణయింపబడిన ధాన్య మొత్తమును ఉద్యోగులు బలవంతాన వళపర్చుకొనవలరు. దానికి ప్రభుత్వం నిర్ణయించిన ధరగాని అంతకు తక్కువ ధరగాని ఇవ్వబడుతుంది

నోటీసు ఇవ్వబడిన అనంతరం ఉద్యోగులు ఉచిత సమయాలలో రైతుల కులాచార సంప్రదాయాలకు మన్నించి ధాన్యపు గాదులను తనిఖీ, సోదాలు చెయ్యవచ్చును. వళపర్చుకొనవచ్చును

జిల్లా కలెక్టరుకు, లేక వారిచే నియమించబడిన ఏజంట్లకుతప్ప ఇతరులకు ధాన్యమును అమ్మ రైతులు శిక్షించబడుదురు. రేషన్ కార్డుపైనా, ఉద్యోగుల పర్మిట్ల పైనాతప్ప, ఇతరత్రా ధాన్యమును కొనుట నేరము. ప్రభుత్వము నిర్ణయించిన ధరల కంటె భిన్నముగా అమ్ముట కొనుటకూడా నేరము.

ఖాదీ లైసెన్సులు

మదరాసు ఖద్దరు కంట్రోలు ఆర్డరు ప్రకారం లైసెన్సులకు దరఖాస్తులు మే 15వ తేదీ వరకు దాఖలు చేయవచ్చునని రాష్ట్రీయ చెక్స్టైల్ కమీషనుగారు ప్రకటించిరి.

వేలము నోటీసు

ఇందుమూలమున తెలియజేయునదేమనగా 5508/8 G రుక్మిణిరామగోపాల్ లాంచిని 8015/7 G వారము 15-5-1947 తేది సాయంత్రము 2 గంటలకు తెనాలితాలూకా రేపల్లెకాలువ 18/6 మైలు పిడపర్రు లాకువద్ద వేలము వేయుదుము మరతులు వగైరా పాటకాలమందు తెలియచేయుదుము

గుదిబండి నాగిరెడ్డి, కొల్లిపర,
ఎం ఎ. రహమాన్.

టెండర్లు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ఈ రైల్వే బ్రాడ్‌గేజ్ సిస్టమునిద
రెజవాడ డిస్ట్రిక్టు—రెజవాడ (సౌత్)

సబ్ డివిజన్ మెయింటెనెన్సు కంట్రాక్టుకు

ఉలవపాడునుండి రెజవాడవరకు గుంటూరు-తెనాలి-రేపల్లె బ్రాంచీలు, రెజవాడనుండి ఎం జి. లైనుమీద 510/18 ఎం జి మైలు (సీతానగరం) వరకు కలుపుకుని) 1947-వ సంవత్సరము జూన్ 11-వ తారీఖు బుధవారము మధ్యాహ్నము 12 గంటలవరకు ఎం ఎస్. ఎం రైల్వే, చీఫ్ ఇంజనీరు మద్రాసువారిచే సీల్డు టెండర్లు తీసుకొనబడును.

పెట్టు 1,కి రు 10/-లు చెల్లించి దరఖాస్తు చేసినచో, టెండరు పారములు, ఇతర డాక్యుమెంట్లు యివ్వబడును.

టెండరు 1-కి రు 500/-లు చొప్పున ధరావతు సొమ్ము ముందుగా చెల్లించవలెను

రంగులు రసాయనములు

రబ్బరు - పీచు - తోళ్ల పరిశ్రమలకు, పిగా - సబ్బు - మిఠాయి దినుసులకు, అగ్గిపెట్టెలు - గాజు - కాగితం పరిశ్రమలకు, సిల్కు - వూలు - ప్రత్తి బట్టల అద్దకాలకు దొరకును

చత్రభుజ్ కె. మాప్జీ,
70, వడ్ గాడి, బొంబాయి 3
బ్రాంచీలు
28, గోవిందప్పనాయక్ వీధి, జి టి మద్రాసు.
206, ఈస్టు మారెట్ వీధి, మధుర.
బీచ్ రోడ్డు, అలప్పి.
డిస్ట్రిబ్యూటర్లు ఆమర్ అండ్ కో.,
బొంబాయి, కాలికట్, కొచ్చిన్.

ట్రావెన్‌కూర్ సప్లయిస్ ఏజన్సీ,
బొంబాయి

ట్రావెన్‌కూర్ రబ్బర్ వర్క్సు వారి ప్రొడక్టులను సప్లయి చేయుదురు మెకానికల్, ఇండస్ట్రియల్, ఆటోమోబైల్, సైకిల్, సర్జికల్, మరియు జనరల్ ప్రొడక్టులు, కాబోట్లైన్లు ప్రత్యేక విశేషము, రబ్బరులో ఏ వస్తువులైనా కొరకును. జాణ్యము, మన్నిక గలిగినవి.

డిస్ట్రిబ్యూటర్లు
KANARICH & Co,
30, General Patters Road,
Mount Road, Madras

సంతానం కలిగిన తర్వాత

బిడ్డపుట్టినతర్వాత శీఘ్రంగా, నిరపాయకరంగా కోలుకొనుటకు అధికమైన పోషణ అవసరమైతే డాక్టర్ల దృష్టిలో టానిక్ వింకోలాయే శ్రేష్ఠమైనది. జబ్బుపడ్డతర్వాత, ఆపరేషనుతర్వాత, శీఘ్రగతిని సురక్షితంగా కోలుకొనుటకు దొరకగల ఉత్తమ టానిక్ ఇదియే దాని జీవనశక్తి నిచ్చే గుణాలే దీనికి కారణమని వారికి తెలుసును.
VINCOLA

మహనకామేశ్వర లేహ్యం

ఇది మహాముఖ్య, నిత్యాగ్ని విస్తృతిని కలిగిస్తుంది అతిమూత్రము మొదలగువాటిని అణించి మంచి బలమును వీర్యవృద్ధిత్వమును కలిగించుటలో అమృతమయినది 2 డబ్బీల ధాలను 20 తులముల డబ్బి రు 2/- పోస్టేజి ప్రత్యేకము.

వి. శి ఏ. అండ్ కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేవి (నెల్లూరుజిల్లా)

ఉబ్బసము

చిత్రకోట కొండముల 3 6 47 పూర్తిమనాడు ఒకమోతాదు తీసుకుంటే వుబ్బసం సయమగును కాబులోయింగ్లీషులో గాని హిందీలోగాని వ్రాయండి
Manager, SRI SEWA MANDAL
Chitrakot, U P.

ప్రెసిడెంటు అమ్లా
హెర్ అయిల్
ఉపయోగించుడు!
అది కేశములను అభివృద్ధి చేయుట గాక, మెదడు కండ్లు మరియు నరములకు బలమును యివ్వగలదు
రతోడే ట్రేడింగ్ కంపెనీ,
మాన్యుఫాక్చరింగ్ కెమిస్ట్సు,
21, తుంపెంగం పిళ్ళ వీధి — మదరాసు.

Edited Printed & Published by
S Sambhu Prasad at the Andhra Patrika Press, No 7 Thambu Chetty St, Madras

హార్లిక్స్ చైతన్యమును తిరిగి చేకూర్చును

ఒక రోజంతయు పనిచేసిన తరువాత అలసిపోవుట సహజమైనదే.
అయితే ఎల్లప్పుడు అలసి నిర్బలులగుట సహజమైనదిగాదు.

మీకు పని కఠినముగా తోచును. మీరెల్లప్పుడు అలసి నిశ్శక్తులుగా నున్నట్లు తలచెదరు. త్వరలో కోపమును వహింతురు.

ఉదయమునగూడ అలసటతో కృంగిన మనస్సుతో లేతురు. మీరు వ్యయపరచిన చైతన్యమును తిరిగి పూర్తిగాచేకూర్చుటలేదు.



మనము భుజించు ఆహారములోని సత్తువనిచ్చు పదార్థములనుండి మనకు చైతన్యముచేకూరునని డాక్టర్లు చెప్పుదురు. కాబట్టి ఆహారపు పరిమాణముకన్న దాని యోగ్యత చాల ముఖ్యమైనది.

సరియైన చిల్లర ధర
రూ 3-6
స్థానిక పన్నులు లేవు

మనము తిను ఆహారములో ఈ చైతన్యమును చేకూర్చు పదార్థములు తగు రూపములో లేకపోయినచో మనము చైతన్యమును వ్యయపరచినంత త్వరగా తిరిగి చేకూర్చజాలము.

డాక్టరు చెప్పునదేమన:

"ఆహారములోని సత్తువనిచ్చు పదార్థములలోటును నరికిద్దుటకు హార్లిక్సును సేవించుడు. ఇది చైతన్యమును చేకూర్చు వస్తువులుగల పాల ఆహారము మరియు ఆరోగ్యమును పటుత్వమును యిచ్చును."

హార్లిక్స్ అతిత్వరలో అలసటను నిర్మూలించి ఆదుటకు,పనిచేయుటకు యథేచ్ఛగా చైతన్యమునుచేకూర్చును ప్రతి ఉదయము ఒక కప్పు హార్లిక్సును సేవించుడు



హార్లిక్స్ ఎట్టి ఆహారము — గోధుమ మాల్టెడ్ పాలు మిటిలోని సత్తువనిచ్చు పదార్థములు పాలు మిగతాదాం శ్యకమైన అవుపాలలో కలిపి హార్లిక్స్ తయారు చేయబడినది. ఇది చేకూర్చుటకై చైతన్యమును తేకూర్చుటకే కాకుండకే ఆహార పదార్థములు తగు మైన సత్తువనిచ్చు పదార్థములు కలపబడిన పరిపూర్ణ ఆహారము. ఇది కండక కండ పుష్టికరమైనది.

హార్లిక్స్ క్రమతప్పకుండ సేవించిన
మీచైతన్యమును వృద్ధిపరచును

H 710

Copyright Horlicks Ltd

చక్కని కురులు



మీరు ప్రక్కపాపిడతీసికొన్నను మధ్య పాపిడ తీసికొన్నను వేలాడు జడవేసికొన్నను జడవేసికొని చుట్టచుట్టుకొన్నను లేక ఊరకనే చుట్టచుట్టుకొన్నను మరేవిధముగా నలంకరించుకొన్నను అందమును విస్తారమయిన కురులు ముఖ్య అవసరము. కేశవర్ధిని సమృద్ధిగా అందమైన కేశములను పెంచును

సహజ సౌందర్యము దేవునిప్రసాదము. అయితే కురుల అందమును కృషిచేసి మీరు కేశవర్ధిని వల్ల పొందవచ్చును

చిన్నతనములోనే కేశముల ఆరోగ్యమునకు, కురుల అందమునకు కేశవర్ధినితో పురాదివేయుడు కేశవర్ధినీ కటాక్షములచే పెంపొందని కేశములులేవు ఎట్టికురులనైనను వృద్ధిచేయును.

కేశవర్ధిని

అందమైన కేశములను పెంచి వాటినిగట్టిపర్చు కేశవర్ధినికొనడ కేశవర్ధిని ఆ 12, కేశవర్ధిని పింపూ ఆ 12, కేశవర్ధిని క్రీం రు 1 ప్యాకింగు, పోస్టేజి అధికము. వర్తకు లందరివద్దను దొరకును లేక

సౌత్ యిండియా కెమికల్స్,

158 తిరువెంకటస్వామి రోడ్డు, ఆర్ యస్. పురము - కోయంబత్తూరు.

రు 10,000 బహుమతులు

మా బ్లాక్ - హెయిర్ ఆయిల్ (రిజిస్టర్డు) వాడితే, వెంట్రుకలు తుమ్మెద రెక్కలవలె నల్లపడి, శాశ్వతంగా నిలచును. ఇది మా స్వామిజివల్ల ప్రసాదింపబడినది వెదకుకు మంచి బలమిచ్చును వెంట్రుకలను రాలనీయదు

దృష్టిని పెంపొందించును మెదడును చల్ల పరచును. ఖరీదు బుడ్డి రు. 2-8-0 లు. మూడు బుడ్లు రు 6-8-0 లు. (పూర్తి మోతాదు)

ఈ మూడెను వ్యాప్తిపరచుటకు ఒక ఫ్యాన్సీ బొమ్మల చేతి గడియారం, ఒక న్యూగోల్డు పుంగరం ప్రతిబుడ్డితో ఉచితంగా యివ్వదలచినాము.

నోటు —నచ్చకపోతే ఖరీదు వాపసు చేయబడును మూడు బుడ్లకు పూర్తి (మోతాదు) పోస్టేజి వుచితము. 4 బొమ్మల చేతిగడియారాలు 4 వుంగరాలు ఉచితము, ఆశాజనం నొందకుండ నేడే వ్రాయుడు, జాబులు యింగ్లీషులో వ్రాయుడు. 8 (2 72)

LONDON C CO, (A P M) P B 165, LAHORE

Gevaert PAPERS

ఇవి యిప్పుడు దొరుకుచున్నవి.

- రిజల్టు: శ్వేతమైన గార్ల్రైట్ పేపరు.
- విషెటు: కాంట్రాస్టు ప్రింటింగుకు అందమైన బ్లాక్‌టోన్‌కు
- ప్రెస్టోనా: క్రేయన్ పద్ధతిలో నిమ్నపుమగా ప్రతి అంశము కనబడుటకు
- ఆర్థోక్రోమ్: శ్వేతమైన ఎలా లార్జింగ్ పేపరు.
- జివాంక్సు వెల్వు మొదటి మూడు రైపెన్డవల్ పేపరు



అలయిడ్ ఫోటోగ్రాఫిక్సు లిమిటెడ్., 193 హారన్ బీరోడు, బొంబాయి

టెండరు

ఎం. ఎస్. ఎం. రైల్వే చీఫ్‌ఇంజనీరు, మద్రాసువారిచే

ఈ క్రింది పనులకు విడివిడిగా సీల్డు టెండర్లు తీసుకొనబడును.

1. మద్రాసు—గూడూరుల మధ్య 15 బ్రిడ్జిలు తిరిగి కట్టుటకు
2. గూడూరు—ఉలవపాడులమధ్య 6 బ్రిడ్జిలు తిరిగి కట్టుటకు.
3. గూడూరు—మనుబోలుల మధ్య 87/6-8 మైలుకద్ద నెం 281 బ్రిడ్జి తిరిగి కట్టుటకు

1947-వ సంవత్సరము మే 21-వ తేది బుధవారము మధ్యాహ్నము 12 గంటలకు టెండర్లు తీసుకొనబడును.

సెట్టు 1-కి రు 200/-లు చొప్పున ధరావతు పైకము ముందుగా చెల్లించవలెను.

టెండరు 1-కి రు 200/-లు చొప్పున ధరావతు పైకము ముందుగా చెల్లించవలెను.

ఉత్తమ శైవమత గ్రంథము

పండితారాధ్యచరిత్ర

పాల్కురికి సోమనాథకవి రచించిన ఉత్తమ ద్విపద కావ్యము. డా॥ చిలుకూరి నారాయణరావుగారిచే పరిష్కరింపబడినది. దీక్షా, పురాతన, వాద మహిమ, పర్వతములను అయిదు ప్రకరణములును ఒకే సంపుటమున గలవు. ఇంత నిర్దిష్టముగ ఈ గ్రంథము నిదివర కెవ్వరును ప్రచురించి యుండలేదు. నారాయణరావుగారు రచించిన అమూల్యమైన పీఠిక కూడ కలదు.

ఆంధ్రగ్రంథమాల పో. బా. 212, మద్రాసు.

సహకారోద్యమ వ్యాప్తి

చెన్నపురి సమావేశ తీర్మానాలు

చెన్నపురి, మే 11 అఖిలభారత సహకారసమావేశం తిరిగి శేడ్యదయం హీరాలాల్ ఖాజీగారి అధ్యక్షతకింద సమావేశమై కో ఆపరేటివ్ ప్లానింగ్ కమిటీ వారి నివేదికను ఆమోదించింది నివేదికలోని ప్రతిపాదనలను ప్రజలలో తీవ్రప్రచారం చెయ్యవలసిన అవసరం ఉన్నదని చెపుతూ వివిధ దేశీయ భాషలలో అనువదించి ప్రచురించాలని సమావేశం తీర్మానించింది.

సహకార సంఘాలలో చేరడానికి ఒత్తిడిలేకుండదనీ, కానీ అధిక సంఖ్యాకులు సహకారసంఘాలలో ఉన్నందువల్ల ఈ సంఘాలు చేసే తీర్మానాలు కాపనాలుగా పరిగణింపబడాలనీ ఒక తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది

నివేదికలోని సూత్రాలను ఆచరణలో పెట్టుటలో విద్య, ప్రచారం, కొనుగోలు దార్లస్టోర్సు, సహకారవాణిజ్య సంస్థలు, సహకారపారిశ్రామిక సంస్థలు, వ్యవసాయికోత్పత్తిసంస్థలు, బహుకార్యనిమిత్తసంస్థలపట్ల ముందుగా శ్రద్ధచూపాలని ఒక తీర్మానం చేసిరి.

అఖిలభారత పారిశ్రామికసంస్థ పెట్టుబడిలో కో ఆపరేటివ్ బాంకులకుకూడా ఇతరషెడ్యూల్డు బాంకుల తో పాటువాటాలనివ్వాలని భారత ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేసిరి.

ఇంకను ఈక్రింది తీర్మానములు ఆమోదించబడినవి

నివేదికలో సూచించబడినట్లు కేంద్ర, రాష్ట్రసంస్థాన ప్రభుత్వాలు సహకారోద్యమానికి ధనసహాయం చేయవలెను. యుద్ధంనుంచి తిరిగి వచ్చిన సిపాయిల నిమిత్తం నివేదిక సూచించిన సహకార కార్యక్రమాలను రాష్ట్రప్రభుత్వాలు ఆచరణలో పెట్టవలెను భూమితనఖా బాంకుల బుణపత్రాలకు సర్కారు గారంటీ ఎప్పటిరీతిగా ఉండవలెను ఈ సందర్భంలో ఇంపీరియల్ బాంకు భూమి తనఖాబాంకు అప్పు పత్రాలను మన్నించకుండుట శోచనీయమనీ, వానిని ప్రభుత్వపు సెక్యూరిటీలతో సమానంగా మన్నించునట్లు రాష్ట్రప్రభుత్వం చర్య తీసుకోవలెననీ తీర్మానించిరి వ్యావసాయికోత్పత్తిలోని మిగుళ్లను సహకార సంఘాల ద్వారానే అమ్మించవలెను రైల్వే రవాణా ఖర్చులను సహకార సంఘాలకు తగ్గించవలెను. విత్తనాలు, ఎరువులు, పరికరాల అమ్మకానికి ప్రభుత్వాలు సహకార సంఘాలనే వినియోగించవలెను

సహకార సంఘాలకు ప్రభుత్వ ధనసహాయం ఇంకా అధికంగా అవసరమున్నప్పటికీ, సంఘాల నిర్వహణలో ప్రభుత్వోద్యోగుల జోక్యం తగ్గవలెను.

దేశీయ పారిశ్రామికాభివృద్ధి మందలైనదాని నిమిత్తం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు నియమించే ప్లానింగ్ కమిటీలు, సలహా సంఘాలన్నిటిలో సహకారోద్యమ కారులకు ప్రాతినిధ్య ముండవలెను

సహకార భీమావిధానంలో పల్లెవాసుల పాలిసీలలో ప్రభుత్వం ధనసహాయం చెయ్యవలెను. సహకార జీవితభీమాను కార్మికులలో వ్యాప్తిగావలెను.

సహకార భీమా సంస్థలకు రిజర్వు బాంకు లేటుకంటె నూటికి ఒకటి మిన్నగా వడ్డీనివ్వవలెను ఈ సంస్థల పెట్టుబడి వల్ల వచ్చే ఆదాయంపై ఆదాయ సుంకం విధించరాదు

పశువులు, పంటల భీమా వ్యవహారాలను పూర్తిగా సహకారసంస్థలకు విడిచిపెట్టవలెను.

ఆహారం వస్త్రం మొదలయిన అత్యవసరవస్తువుల సేకరణ పంపకాలను పూర్తిగా సహకారసంస్థలకు కేంద్ర, రాష్ట్ర సంస్థానప్రభుత్వాలు ఒప్పగించవలెను.

ప్రత్యేకంగా కేంద్రసహకార వ్యవహారపరిహార సంస్థస్థాపన అనవసరం. అవసరవిషయాలను అఖిలభారత సహకార సమావేశం ద్వారా నిర్వర్తించవచ్చును సర్వసహకారసంస్థలూ కలిసి ఒకే అఖిలభారత సహకారసమావేశములో చేరుటకు యత్నించవలెను

రాష్ట్రీయసహకారసలహా సంఘాలలో అనధికార సహకారోద్యమకారుల ప్రాతినిధ్యంఅధికంగాఉండవలెను సహకారశాఖలోని ఆయ వ్యవసాయశాఖను నిర్వాహకశాఖను విడతీయవలెను.

వ్యావసాయికార్థిక ఉపసంఘం సూచించిన ప్రత్యేక వ్యావసాయిక పరపతి సంస్థల స్థాపన అనవసరం ఆ వ్యవహారాలను ప్రస్తుత సహకార సంఘాలకే పూర్తిగా ఒప్పగించవలెను.

తీర్మానాల అనంతరం ఇ వాలెస్ స్వీడన్‌లో సహకారోద్యమం గురించిన ఉపన్యాసంతో సమావేశం ముగిసినది.

వాణిజ్య విద్యావిదానం సంస్కరించాలి

డా॥ బి. వి. నారాయణస్వామి నాయుడుగారి ప్రసంగం

చెన్నపురి, మే 12 మద్రాసు, ఆంధ్ర రాష్ట్ర విశ్వవిద్యాలయాలలోని వాణిజ్య విద్యావిధానం సంస్కరించ బడాలనీ, దేశీయ ఆర్థిక వాణిజ్య వ్యవస్థనుగురించి విద్యార్థులు సమగ్రజ్ఞానం ఆర్జించాలనీ, విద్యార్థులకు వాణిజ్య విద్యాభ్యాసంతో పాటు వాణిజ్య సంస్థలలో అనుభవాన్ని కూడా లభించే ఏర్పాటును విశ్వవిద్యాలయాలు చేయాలనీ పచ్చయప్ప కళాశాల ప్రిన్సిపాల్ డా॥ బి. వి. నారాయణస్వామి నాయుడుగారు నిన్న సాయంకాలం కమర్షియల్ గ్రాడ్యుయేట్ ఎసోసియేషన్ ప్రారంభోత్సవ సందర్భంలో ఉద్ఘాటించిరి. దక్షిణ భారత వాణిజ్య సభాధ్యక్షులు శ్రీ వి. పాండురంగయ్యగారు అధ్యక్షత వహించిరి

బి. కాం పరీక్షలో ఉత్తీర్ణులైనవారు మూడు సంవత్సరాలు వాణిజ్య సంస్థలలో అనుభవంపొందితేగాని ఉద్యోగాలివ్వరాదనుట ఉచితం కాదనీ ఒక సంవత్సరం లేక ఆరుమాసాలు అనుభవం ఉండిన చాలుననీ, ఈ సంవత్సరానుభవాన్ని విశ్వవిద్యాలయలే ఏర్పాటుచేసి తదనంతరమే డిగ్రీ లివ్వాలనీ డా॥ నాయుడుగారనిరి ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఈ ఎసోసియేషన్, కృషిచేయ్యవలెననిరి సహకారశాఖలో ప్రత్యేకంగా బాచిలర్ ఆఫ్ కో ఆపరేషన్, అను కోర్సును ప్రారంభించాలని మద్రాసు ప్రభుత్వం కోరినది. కాని సహకార శాఖలోనూ, భీమాలశాఖలోనూ, రవాణాల శాఖలోనూ ప్రత్యేక శిక్షణ నివ్వగల కోర్సులను బి కామ్ (ఆనర్సు) లోనే స్థాపించుటకు మద్రాసు విశ్వవిద్యాలయం నిశ్చయించినది. ఈ కార్యక్రమాన్ని ఎకాడమిక్ కౌన్సిల్ వారు ఆమోదిస్తే మరునటి సంవత్సరమే పచ్చయ్యప్ప కళాశాలలోనూ, బి టి కానంద కళాశాలలోనూ ప్రారంభం కాగలదని డా॥ నాయుడుగారు చెప్పిరి, ఇట్టి కోర్సులు మరే విశ్వవిద్యాలయంలోనూ లేవు.

వాణిజ్య విద్యను అభ్యసించిన వారిపై ముందు ముందు గురుతరమైన బాధ్యతగలదని డా॥ నాయుడు చెప్పిరి. దేశములో వాణిజ్యం సక్రమ మార్గాలపై నడవవలసియున్నది. దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచుటకు ఈ విద్య నభ్యసించిన వారే పూనుకోవలెను.

తరువాత డా॥ నాయుడుగారు ప్రభుత్వ ఆర్థిక విధానాలపై ప్రసంగించిరి. రెండు ప్రపంచసంగ్రామాల ఫలితంగా జాతీయార్థిక జ్ఞానం పెద్దపరిణామం పొందినది ప్రభుత్వమే పారిశ్రామిక వాణిజ్యాభివృద్ధికి పూనుకోవలసివచ్చినది శాంతిసమయంలో గూడా నిరుద్యోగమును నిర్మూలించుటకు, దేశీయ పారిశ్రామిక వాణిజ్యాల పరిమాణమును తగ్గకుండా నిలపుటకు ప్రభుత్వం యత్నించవలెను ప్రభుత్వ ఆయవ్యయాలలో కొరత ఉండుట దేశమునకు శ్రేయస్కరమని అందరూ గ్రహించిరి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు విధించుటలో తమ విధానమును మార్చుకొనవలెను దేశీయార్థిక పునర్నిర్మాణము నిమిత్తం కేంద్ర ప్రభుత్వం తమ ఆర్జనలో మరి కొంత పాలును రాష్ట్ర ప్రభుత్వాలకివ్వవలెను.

తర్వాత ఎసోసియేషన్ సభ్యులు దక్షిణభారత వాణిజ్యసభ వ్యవహారాలను పరిశీలించి వాణిజ్యములో అధిక జ్ఞానమును ఆర్జించుటకు అవకాశమివ్వగలరని అధ్యక్షులు శ్రీ పాండురంగయ్యగారు వాగ్దానమిచ్చిరి కార్యదర్శి ఎసోసియేషన్ ఆశయాలను గురించి తెలిపిరి.

ఆంధ్రవైతాంగ విద్యాలయం

మద్రాసు, మే 11 ఆంధ్రరాష్ట్ర వైతుకాంగ్రెసు ప్రధానకార్యదర్శి, శ్రీ చెగిరెడ్డి బాబిరెడ్డిగారీక్రింది విజ్ఞప్తి చేయుచున్నారు —

చిత్తూరుజిల్లా, దిగువమాఘం, శివగిరి ఆశ్రమములో, ఆంధ్రవైతాంగ విద్యాలయం, మే 20 నుండి, జూను 20 వరకు జరుగుతూవుంది.

దేవభక్తి ప్రపూరిత, కార్యకలాపనిర్వహణలో, జైళ్లకుపోయినవారిలోనూ, పోనివారిలోనూ, యెంతోమంది జాతీయ సమస్యలలో, సమగ్రమైన శిక్షణపొందని వారున్నారు. పాతిరోజులు మారిపోతూవున్నవి జాతీయవాదులందరూ, మూత్న పరిస్థితుల కెగుర్కొనవలసి వస్తోంది పరపాలన, త్వరలోనే, తొలగిపోబోతూవుంది

కీష్టసమయంలో, నిండుధైర్యంతో నిలబడి, ప్రజలను, సక్రమంగా, సమయోచితంగా, నడిపించాలంటే, వివిధ విషయాలపై, సమగ్ర,శాస్త్రోక్తమైన జ్ఞానమవసరం.

వివిధజాతీయ కష్టములమధ్య, ఐక్యత, సహనము, సహకారము, పెంపొందించి, దేశపునర్నిర్మాణము, పురోభివృద్ధి పట్ల, దృష్టిని కేంద్రీకరించవలసివుంది

ఇలాంటి సకల విషయాలపై, తరిపీయతు నిచ్చుటకే యీ విద్యాలయము నుద్దేశించబడినది దేశనాయకులు, ఆచార్యులుగా, గ్రంథకర్తలు, వి. వి. గిరి, ఆచార్య అనర్వాలా జె సి. కుమారప్ప, సుచేతాకృపలానీ, జుగల్‌కిషోర్, ఇంకా పలువురు రాష్ట్రనాయకులు. వివిధవిషయాలపై శిక్షణ యొసంగెదరు.

గాన, యీసదవకాశమును, జారవిడువక, యువతీ, యువకులందరూ, విద్యాలయములో శిక్షణము పొందవలెనని నా మనవి "

భారతదేశ ఆహారపరిస్థితి

కె యల్ పంజాబీగారి సమీక్ష

కరాచీ, మే 9 "భారతదేశములోని ఆహారకొరతను ఎదుర్కొనుటకు,లోటును భర్తీచేసుకొనుటకు 40 లక్షల టన్నుల ఆహారధాన్యమును ఇప్పించవలసినదిగ భారత ప్రభుత్వము అత్యవసర ఆహారసంఘము వారిని కోరియుండెను" అని కె. యల్. పంజాబీగారు నేడిచట జరిగిన పత్రికా విలేఖరుల సమావేశములో ప్రకటించెను

దేశమునందలి ఆహారపరిస్థితులు సమీక్ష చేయుము, బియ్యము విషయమున అంత ఇబ్బందిలేదని, గోధుమకొరత కొంత ఆందోళన కరముగనున్నదని వీరు తెలిపిరి. ఈ సంవత్సరము మొదటి ఆరుమాసములకు అవసర ఆహారసంఘముపారు భారతదేశమునకు 4,10,000 టన్నుల బియ్యమును కేటాయించిరి మిగత అర్థసంవత్సరమునకు ఇప్పటివరకు ఎట్టికేటాయింపు జరుగలేదు అని మరల కేంద్రప్రభుత్వ ఆహారశాఖ కార్యదర్శి ప్రకటించెను.

"ఈసంవత్సరము గోధుమపంటలో దాదాపు 10 లక్షల టన్నులలోటు ఏర్పడింది గోధుమలు దిగుమతి కాకుండుటకు ధర విషయమున అంతర్జాతీయ గోధుమ పథవారొక నిర్ణయమునకు రాలేకపోవుటే" అని పంజాబీగారు తెలిపిరి.

బర్మామంత్రి లంచగొండితనం

బర్మాప్రధాని చేసిన నిందారోపణ

రంగూను, మే 10 వ్యాపారశాఖ పప్పయిలశాఖ తాలూకు బర్మా మంత్రి యుబాపిగారు తన వ్యవహారములను నిర్వహించుటలో అక్రమంగా వ్యవహరించుచున్నాడని అపభ్రంశముగా ప్రవర్తించుచున్నాడనియు ఆయనపై బర్మా ప్రధాన మంత్రియగు యు ఆంగ్ సాన్ గారు నిందారోపణ చేసిరి.

ఆయన మంత్రివర్గములోనుండి రాజీనామా నీయవలెననియు ఫాసిస్టు ప్రతికూలపక్షమువారు కోరవలెనని ఫాసిస్టు ప్రతికూలపక్షమువారు తీర్మానించిరి

యుబాపిగారు యీ విషయమై యిలా అన్నారు.

ఫాసిస్టు ప్రతికూల పక్షమువారు తమ పార్టీ కార్యవర్గములో నుండియు బర్మా మంత్రివర్గములో నుండియు రాజీనామా నీయవలెనని నన్నుకోరిరి ఈవార్త విని నేను నిర్ఘాంతపోయితిని. కాని, నాకు ప్రతికూలంగా కొందరు కుట్రచేసి నన్ను తొలగించవలెనని ప్రయత్నిస్తున్నారని నాకు తెలియును.

నేడుగాని రేపుగాని నేను నా రాజీనామాను గవర్నరువద్ద దాఖలు చేయుచున్నాను.

మదరాసు రేడియో

మే 14 తేదీ బుధవారము

(బి. యు. యం. 211 మీ.) ఉ॥ 7-30 యం బి మీనన్ (వీణ) 8-0 ఆంగ్లమున వార్తలు 8-15 టాకీరికార్డులు 8-30 ఎ కే. సరోజిని మ॥ 12 30 టి పి. జయరామ నాయుడు (ఫిడేలు) 1-30 ఆంగ్లమున వార్తలు. 1-40 రికార్డులు. 2-15 యం యస్ నటరాజయ్యర్ 2-45 రికార్డులు సా॥ 5-30 ఏమునికృష్ణయ్య (నాగస్వరం) 6-0 ఆంగ్లమునవార్తలు 6-20 గంగాబాయి సుబ్రహ్మణ్యం 7-0 రికార్డులు. రా॥ 8-0 సంకల్పము. పర్యవసానము. (తెలుగునాటకం) 8-15 రాగం, తానం, పల్లవి (డి కే పట్టమ్మాళ్) 9-0 ఆంగ్లమునవార్తలు. 10-0 ఎంకిపాటలు (కే. నుల్లికార్జునరావు)

మదరాసు 2 ఉ॥ 7-10; సు॥ 2-5; సా॥ 7-15 తెలుగులోవార్తలు. సా॥ 6 30 గ్రామీణులకై తెలుగులో ప్రసారం. రా॥ 7-30 9-30 రికార్డులు.

తిరుచినాపల్లి

సా॥ 5-0 రా॥ 8-30 యస్. ఆర్. మీనాక్షిసుందరం 7-0 రికార్డులు రా॥ 8-0 యం. ఆర్ కృష్ణమూర్తి అయ్యర్ 9-45 రికార్డులు

వెనుకంజ వేయవద్దు బిస్మాగ్ తీసికొనుము

తినటానికి భయంగా వుందా? ఆయాసము అజీర్తి, ఇంకా ఇతర ఉదరసంబంధమగు వ్యాధులతో బాధపడే అనేకవేలమందిలో మీరు గూడా ఒకరైతే, ప్రతిసారి భోజనానంతరము, బిస్మాగ్ తీసుకొనండి వెంటనే యీ బబ్బులన్నీ మాయమవుతాయి బిస్మాగ్ (బైసురేటెడ్ మెగ్నీషియా కు సంగ్రహనామము) పొడరుగానైనా, బిళ్లగానైనా, సేవించడానికి బాగా వుంటుంది అధికామ్లమువల్ల కలిగే అన్నివ్యాధులనుండి తక్షణమే విముక్తినిచ్చును.

అందరు కెమిస్టులవద్ద దొరకును

నిరువయోగమైన ఇమిటేషనుల గురించి జాగ్రత రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు కొరకు చూడండి.

'BISURATED' MAGNESIA BISMAG

BISMAG

ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటరులు

Geoffrey Manners & Co, Ltd

బొంబాయి, కలకత్తా, మద్రాసు, లాహోరు

శ్రీ చిత్రకోట దమనాశక వసమూలిక

ఉబ్బసంతో బాధపడేవారు పై మూలిక ఒక్క మోతాదు 3 6 47 తేది పౌర్ణమినాటిరాత్రి సేవించి పెంచిన పుట్టము పూర్తిగా నయమవుతుంది హిందీలోగాని యింగ్లీషులోగాని జాబువ్రాయండి

Manager
SHRI CHITRAKUT DAMA NASAK AYURVEDIC SEVA ASHRAM, CHITRAKUT, (Banda)

నెక్-టై గుర్తుగల

కేసర్ బిలాస్

ఎర్రని ఆకు జర్దా

మోహినీ జర్దా

మహమ్మద్ ముస్తఫా హుసేనుగారి ఫెక్ట్రి బ్రాండ్ జర్దా ఫ్యాక్టరీ 141, హౌరా రోడ్ హౌరా

పట్టణంలో అందరు చెప్పుకుంటున్నది

విజయరాఘవాచారిరోడ్డు త్యాగరాయనగర్‌లో

ఇంజనీరింగ్ & ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ గురించే

వచ్చిచూడండి

* తక్కువ వెలలో ఆధునికమైన కాంక్రీటు గృహము.
* కాల్లాప్సిబుల్ ఫర్నిచరులో పరికిత్తడిలైన్లు
* * పోర్టబుల్ ఎలక్ట్రిసిటీ జనరేటర్.
* అద్భుతమైన దేవాలయ ప్రవేశ ప్రదర్శనము.

ఇవి ఇంకా అనేకమైన విద్యావిషయక ప్రదర్శనములు, వినోద కాల క్షేపాలు, టార్పర్ ఛాంబర్ డమ్మీహోర్సుడ్యాన్సు ఫిలింషో ఎలెక్ట్రిక్ ట్రెయిన్ మ్యాజిక్ సంగీతం ఇంకా ఇంకా!

ప్రతిదినం సాయంత్రం 4 మొదలు 10 వరకు ప్రవేశం 4 అణాలు

మహాసిద్ధి దాతా కవచం

యోగిరియోగీశ్వరి కోరినట్లు పంపబడుచున్నవి లక్షరూపాయలు ఖర్చుపెట్టినా, జీవితము ధారపోసినా, పొందిపలేని పని యీ కవచం ధరిస్తే పొందిపవచ్చును

అష్టధారు కవచం... రు 7-12-0

బంగారు కవచం ..., రు 15-12-0

జాబులు ఇంగ్లీషులో వ్రాయుము

SHRI JOGI ASHRAM, P. O Katrisarai (Gaya)

గవేరియా మిత్రర్

కెగరోగముకు గ్యారంటీగా ఉచితము

ఫీ 1-8 రు 3-0-0

డర్బార్ మెడికల్ హాల్, కెఎవాడ

నిజానికి బి. ఎస్. ఎ. కై వినియోగించిన డబ్బు లాభదాయకమైన పెట్టుబడి. సైకిలు సవారి నుండి పొందే ఆనందమును అధికపరచును. కొత్త బి. ఎస్ ఎల విషయమై మీస్థానిక డీలరు మీకు విశదపరచును. మీకు కావలసిన స్పెషల్ సమూనాకై ఇప్పుడే రిజిస్టరు చేయుడు.

బి ఎస్ ఎ సైకిల్సు లిమిటెడ్ ఇంగ్లాండు

Copyright B S A CYCLES LTD B GLAND

మద్రాసు ప్రెసిడెన్సీకి డిపో మేనేజరు

ఎ.పి. శివంగారు, 114, సైనియప్పనాయక్ వీధి, పి. టి మద్రాసు